భాషా చంద్రిక

(తెలుఁగు వ్యాకరణము, వచన రచన, లేఖారచన)

(PART—I)

మూఁడవ ఫారము

ఒకండరీ పాఠశాలలలో ప్రాంతీయభాషాభ్యసన సందర్భమున డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ వారిచే ప్రచురింపఁబడిన పాఠ్యప్రణాళిక ననుసరించి వ్రాయఁబడినది.

(ఫోర్టు సెంటుజార్జి గెజట్ - జూన్ 26, 1951)

★

రచయితలు

ఉభయభాషాప్రవీణ

డి. వి. పి. భుజంగశర్మ, కొల్లిపర.

విద్వాన్

కె. వి. రామశాస్త్రి, కాజేపల్లిగూడెం.

విద్వాన్ :

తుమ్మలపల్లి రామకృష్ణశాస్త్రి, మార్కాపురం.

కె. వి. దేశికాచారి, ఎం. ఏ, బి. ఇడి.,

యలమంచిలి.

★

పబ్లిషర్సు :

లలితా అండ్ కో., ఏలూరు

బ్రాంచెస్ : తెనాలి - విజయవాడ.

1954

హక్కులు మా యధీనము] [వెల రు 0—12—0

C-7992

72,248

అలితా ప్రింటింగ్ వర్క్స్
ఏలూరు

పీఠిక

'భాషాచంద్రిక' తెలుఁగు బాలబాలికలకు తెలుఁగు భాషయొక్క స్వరూపము తెల్పి నిర్దుష్టముగ వచనరచనము, లేఖారచనయు చేయుటకు వలసిన మార్గము చూపుట కుద్దే శింపఁబడినది.

ప్రాంతీయభాషాభ్యసన సంబంధమున ప్రభుత్వము వారు ప్రచురించిన పాఠ్యప్రణాళికను 'భాషాచంద్రిక' అనుసరించి యున్నది. భాషయొక్క స్వరూపమును గుర్తెరుఁగుటయే వ్యాకరణముయొక్క ప్రయోజనము. భాష కాలక్రమమున వసేకమగు మార్పులఁబొంది పెరుగుచున్నది. అట్టి పరిణామము ఉదాహరణములచేఁ జూపుటవలన బాలబాలికలు గ్రహించునట్లు చేసి అట్లు గ్రహించిన అంశములను అభ్యాసముల మూలమున వారు మనస్సున దృఢీకరించుకొనునట్లు చేయవలెను. వచన రచనను నిర్దుష్టముగాఁ జేయుటకుఁ దోడ్పడుటయే వ్యాకరణాంశముల యుపయోగము.

సాధారణముగ ప్రచారములోనున్న తెలుఁగు వ్యాకరణములలో 'సూత్రము' లకు ప్రాధాన్యమొసఁగబడుచున్నది. సూత్రములు ముందుగఁ జెప్పుటకంటె వ్యాకరణాంశములను, ఉదాహరణములవలన విద్యార్థులు గ్రహించు పద్ధతి (Inductive Method) యే సహేతుకమైనది; అనుకూలమైనది. ఈ పద్ధతివలన బాలబాలికలకు వ్యాకరణము విషయమున ఏవగింపు కలుగకపోవుటయేగాక అభిరుచికూడ నేర్పడును. వ్యాకరణమునకును వచనరచనకును అవినా భావ

సంబంధము గలదనికూడ గ్రహింపఁదగును. వ్యాకరణము సాధనము (means); వచన రచన సాధ్యము (end).

పై యంశముల దృష్టియం దుంచుకొని నూతన ప్రణాళికను నూతనవిధానము ననుసరించి 'భాషాచంద్రిక' (మొదటి భాగము) ప్రాసితిమి. సిలబసునందు సూచింపఁబడిన రీతిగ ఆయా ఫారముల విద్యార్థుల మానసిక ప్రవృత్తికిని, గ్రహణ శక్తికినిఁ దగినవిధమున వ్యాకరణాంశములను ఏకకేంద్ర విధానము (Concentric Plan) ననుసరించి ప్రదర్శించుటకు శక్తివంచనలేక యత్నించితిమి అభ్యాసములలో నిందీయఁబడినవేగాక పార్శ్వగ్రంథములనుండి మరికొన్నిటి నెంచి విద్యార్థులచేఁ జేయించినచో నెక్కువ యుపయోగకరముగ నుండును.

'భాషాచంద్రిక' భాషాభిమానుల యాదరము బడసి తెలుఁగు బాలబాలికల కన్నివిధములఁ దోడ్పడగలదని విశ్వసించుచున్నారము.

ఇట్లు,

15-11-1951 గ్రంథకర్తలు.

విషయసూచిక

		పుట
1.	వాక్యము – తద్విభాగములు	... 1
2.	తత్సమ, తద్భవ, దేశ్యపదములు	... 6
3.	కళాద్యుత్పత్తికృతిక వివరణము	... 13
4.	కర్త్రర్థక కర్మార్థకములు	... 16
5	క్రియల రూపములు	... 18
6.	అసమాపక క్రియలలోని తరగతులు	... 20
7.	విరామచిహ్నములు	... 22
8.	శబ్దలక్షణము – క్రియలు	... 23
9.	ప్రత్యక్షపరోక్షసంభాషణములు	... 26
10.	సంధులు	... 28
11.	సమాసములు	... 36
12.	సమాసములలోనిభేదములు	... 38
13.	పరిచ్ఛేదము	... 42
14.	వ్యాసరచన	... 48
15.	లేఖారచన	... 73
16	అనుబంధ వ్యాసములు	... 80

భాషా చంద్రిక

(తెలుఁగు వ్యాకరణము)

(PART — I)

మూఁడవ భాగము

1. వాక్యము - తద్విభాగములు

1. ఒకనాడొఁక యాకలిగొన్ననక్క- యొక పందిరిపై పండిన ద్రాక్షపండ్లను చూచెను.
2. దశరథుని కుమారుఁడగు శ్రీరాముఁడు దండకారణ్యములో భయంకరులగు రాక్షసులను చంపెను.
3. మా యుపాధ్యాయులు గణితమును బాగుగ బోధింతురు.
4. నిన్న నొక ముసలి బ్రాహ్మణుఁడు వడకుచు వీధి వెంబడిఁ బోవుచుండెను.

మీఁద వ్రాసిన వాక్యములను పరిశీలింపుడు. మొదటి వాక్యములో 'చూచెను'-క్రియ; నక్క- - కర్త; ద్రాక్షపండ్లను - కర్మ.

కర్తయగు నక్క- యెట్టిదో తెల్పు మాటలు కొన్ని గలవు. ఎట్టి నక్క- యనగా నొక యాకలిగొన్న నక్క-. అందుచే 'ఒక యాకలిగొన్న' యను పదములు కర్తకు సంబంధించినవి.

'చూచెను.' అనునది క్రియ ; పై వాక్యమున క్రియతో సంబంధించిన పదములుకూడ కొన్ని గలవు. ఎప్పుడు చూచెను ? ఒకనాడు చూచెను. ఎక్కడ చూచెను ? ఒక పందిరిపై చూచెను. కనుక 'ఒకనాడొక పందిరిపై' యను నవి క్రియకు సంబంధించినవి.

'ద్రాక్షపండ్లను' అనునది కర్మ. ఎట్టి ద్రాక్షపండ్లను ? 'పండిన' ద్రాక్షపండ్లు. పండిన అనునది కర్మకు సంబంధించిన పదము.

కర్త	కర్తకు	క్రియ	క్రియకు	కర్మ	కర్మకు
	సంబంధించినవి.		సంబంధించినవి.		సంబంధించినవి.

2 వ వాక్యము చూతము

శ్రీరా	దశరథుని	చంపెను	దండకార	రాక్షసు	పెక్కు
ముఁడు	కుమారుఁడగు		ణ్యమున	లను	భయంకరులగు

3 వ వాక్యము చూతము

ఉపాధ్యా	మా	బోధిం	బాగుగ	గణిత
యులు		తురు		మును

4 వ వాక్యము చూతము

బ్రాహ్మ	ముసలి	పోవుచుం	నిన్న	వడ
ణుఁడు		డెను	కుచు	వీధి-
				వెంబడి

కర్తకును, కర్మకును 'ఎట్టి' యనునది చేర్చి ప్రశ్న వేయుటచే వానికి సంబంధించిన పదములు తెలియును. ఎచ్చట, ఎప్పుడు, ఎట్లు అనునవి క్రియకుచేర్చి ప్రశ్నించుటచే క్రియకు సంబంధించిన పదములు తెలియును.

వాక్యమునందున్న పదములు పైన చెప్పిన ఆరు భాగములుగ — అనగా

(1) కర్త

(2) కర్తకు సంబంధించిన పదములు

(3) క్రియ

(4) క్రియకు సంబంధించిన పదములు

(5) కర్మ

(6) కర్మకు సంబంధించిన పదములు

గా విడదీయవచ్చును.

ప్రతివాక్యమునందును ఈ యారుభాగములు నుండి తీరుననిమాత్రము తలఁపకూడదు. కొన్నిటియందుండవచ్చును, కొన్నిటియందు కొన్నిభాగములు లేకపోవచ్చును. ఈ యంశములను గమనించి వాక్యములను వివిధభాగములుగ విడదీయుటచే నొక పదమునకును మరియొక పదమునకును గల సంబంధము స్పష్టమగును. ఈవిధముగ వాక్యవిభజన చేయుటకు క్రింది పట్టిక తోడ్పడును.

1	2	3	4	5	6	7
వాక్య సంఖ్య	కర్త	కర్తృ సంబంధులు	క్రియ	క్రియా సంబంధులు	కర్మ	కర్మ సంబంధులు
1	నక్క–	ఆకలిగొన్న, ఒక	చూచెను	ఒకనాఁడు, పందిరిపై	ద్రాక్షపండ్లను	పండిన
2	శ్రీరాముఁడు	దశరథుని కుమారుఁడగు	చంపెను	దండకారణ్యమున	రాక్షసులను	పెక్కు– భయంకరులగు
3	ఉపాధ్యాయులు	మా	బోధింతురు	బాగుగా	గణితమును	
4	బ్రాహ్మణుఁడు	ముసలి	పోవుచుండెను	నిన్న వడకుచు, వీధి వెంబడి		

మొదటి అభ్యాసము

క్రింది వాక్యములను పట్టికరూపమున వివిధభాగములుగ విభజింపుము :—

1. వృద్ధుఁడగు నొక ముని యొక వనములో తపస్సు చేయుచుండెను.
2. ఒక దినమున నారాయణుని దుక్కి—యెద్దులు బురదలో దిగబడెను.
3. పరిశుద్ధమగు జలము మంచి యారోగ్యమును గల్గించును
4 కొండలయందుపడు వాననీరు నదులుగాఁ బ్రవహించును.
5. సూక్ష్మబుద్ధిగల యాకుక్క— వారియుద్దేశ్యమును క్షణములో గ్రహించెను.
6 ఎన్నఁడును చెడుకార్యములఁ జేయకుము.

———

2. తత్సమ, తద్భవ, దేశ్యపదములు

(i) వేర్వేరు తరగతుల పదములు

1. ఈ ప్రశ్న చాల కఠినముగనున్నది.
2. ఆ బాలుఁడు చూతఫలమును భక్షించెను.
3. నీ పుత్రుము నిచటకు దీసికొనిరమ్ము.

పై వాక్యములను గమనింపుము. తెలుఁగు భాషలో సంస్కృత పదములు విరివిగా వాడఁబడుచుండును సంస్కృత పదములకు తెలుఁగు ప్రత్యయములు చేర్చి తెలుఁగులో వాక్యమును వ్రాయుట సాధ్యమగును ; కాని సంస్కృతపదములతో వ్రాయుటయే సహజముగనుండును.

తెలుఁగు భాషలో నుపయోగింపఁబడు పదములను రెండు ప్రధానభాగములు చేయవచ్చును, (1) సంస్కృతపదములు (2) అచ్చ తెలుఁగు పదములు. సంస్కృత పదములు తెలుఁగున వాడఁబడునపుడు తెలుఁగు ప్రత్యయములు వాని చివర చేర్చఁబడును.

1 వ వాక్యములో—ఈ-అచ్చ తెలుఁగు పదము, ప్రశ్న-సంస్కృతపదము ; చాల-అచ్చతెలుఁగు, కఠినముగ-సంస్కృతము . ఉన్నది—అచ్చ తెలుఁగు.

2 వ వాక్యములో—ఆ-అచ్చు తెలుఁగు ; బాలుఁడు-సంస్కృతము ; చూతఫలమును - సంస్కృతము ; భక్షించెను - సంస్కృతము.

3 వ వాక్యములో—నీ-అచ్చు తెలుఁగు , పొత్తమును - అచ్చు తెలుఁగు , ఇచటకు-అచ్చు తెలుఁగు , తీసికొని - అచ్చు తెలుఁగు ; రిమ్మ - అచ్చు తెలుఁగు.

రెండవ అభ్యాసము

క్రింది వాక్యములలో సంస్కృతపదము లేవో అచ్చు తెలుఁగుపదములేవో రెండు శీర్షికలక్రింద విడదీసి వ్రాయుము.

విషజీవులుగల పదార్థములను భుజించుట వలనగాని యట్టి జలమును త్రాగుటవలనగాని యాజీవులు మనశరీరములో ప్రవేశించి, కొలదికాలములో లక్షోపలక్షలుగాఁ బెరిగి రోగమును బుట్టించుచున్నవనియు, విషూచి యిట్లే వ్యాప్తమగుచున్న దనియు నిదివరలో చెప్పఁబడియున్నది. సూక్ష్మజీవులు మన కంటికగుపడిక వాయువునందెగురుచు మనము గాలి పీల్చునపుడు లోనఁబ్రవేశించి లక్షలకొలది జీవులుగా వృద్ధిబొంది రక్తమంతటను వ్యాపించి రోగమును కలుగఁజేయుచున్నవి.

(ii) తత్సమ, తద్భవ, దేశ్య, అన్యదేశ్యములు

క	ఖ	గ
పుస్తక	పుస్తకము	పొత్తము
అగ్ని	అగ్ని	అగ్గి
వైద్య	వైద్యుఁడు	వెజ్జు
చంపక	చంపకము	సంపెంగ
శృంగార	శృంగారము	సింగారము

పైన (క) క్రిందనున్నవి కేవలము సంస్కృతపదములు, (ఖ) క్రిందనున్నవి ఆ సంస్కృతపదములే తెలుఁగు ప్రత్యయములు చేర్చి తెలుగులో వాడునప్పుడేర్పడు రూపములు; (గ) క్రింద నున్నవి సంస్కృతపదములు కొంత మార్పుచెంది తెలుఁగులో వాడబడు రూపములు. పైన చెప్పినదానినిఁబట్టి సంస్కృతపదములు తెలుఁగు ప్రత్యయములుచేర్చి తెలుఁగు భాషలో నుప యోగింపఁబడుననియు, కొన్ని సంస్కృత పదములు రూపములో కొంత మార్పుజెంది తెలుఁగులో వాడబడుననియు తెలియుచున్నది. సంస్కృతభాష కొన్ని మార్పులను బొంది ప్రాకృతభాష లేర్పడినవి. ఉదాహరణ :-రాజ్ఞీ యను సంస్కృతపదము ప్రాకృతమున రాణీగా మారినది. రాణీ అను పదము తెలుఁగులో రాణిగా వాడబడుచున్నది. శృంగార (సం)-సింగారో (ప్రా) సింగారము (తె) ఇట్లు ప్రాకృతపదములు తెలుఁగు ప్రత్యయములు చేర్చఁబడి తెలుఁగున నుపయోగింపఁబడుచున్నవి. కొన్నిపదములు ప్రాకృత

భాషనుండిగూడ కొద్దిమార్పులు జెంది తెలుఁగులో వాడ బడుచున్నవి.

సం	ప్రా	తె
లక్ష్మీః	లచ్ఛీ	లచ్చి
అంగారః	ఇంగాలో	ఇంగలము

ఇట్లు తెలుఁగులో వాడఁబడు సంస్కృతపదములు వాని యుత్పత్తిని బట్టి రెండు విధములని పైనజెప్పిన విషయ ములవలన తెలియుచున్నది. (1) సంస్కృతపదములుగాని ప్రాకృతపదములుగాని తెలుఁగు ప్రత్యయములు చేర్చి యుప యోగింపఁబడునవి. (2) సంస్కృతపదములుగాని, ప్రాకృత పదములుగాని రూపమునందు మార్పుజెంది తెలుఁగున వాడఁబడునవి—వీనిలో మొదటి తెగకు తత్సమము లందురు. తత్-అనగా సంస్కృతభాషతోగాని, ప్రాకృతభాషతోగాని సమములు, సమానమైనవి యని యర్థము.

రెండవ తెగకు తద్భవములు—అని పేరు.

తత్-అనగా సంస్కృతమునుండిగాని ప్రాకృతము నుండిగాని భవములు-పుట్టినవి.

ఈ పారము మొదటఁ జెప్పిన (ఖ) క్రిందివి తత్సమ ములు. (గ) క్రిందివి తద్భవములు.

సంస్కృత పదములలోని నామవాచకములును, విశే షణములును, కొన్ని క్రియలును, తెలుఁగు ప్రత్యయములతో తెలుఁగుభాష యందు స్వారస్యముగ నుపయోగింపఁబడు

చున్నవి. కాని వానిలో కొన్నిటికే తద్భవములు గలవు; యన్నిటికిని లేవు. సంస్కృతపదము లన్నిటికిని తెలుఁగున తద్భవములు లేవు.

తత్సమములు, తద్భవములు అను రెండు తెగలుకాక తెలుఁగుభాషలో మరికొన్ని విధములగు పదములుగూడ గలవు. నేను, నీవు, వాఁడు మొదలగు సర్వనామములు, తల్లి, తండ్రి, పాలు, పెరుగు మొదలగు నిండ్లలో నందరును సర్వసాధారణముగ వాడుకొను నామవాచకములును, తిను, చేయు, కొట్టు మొదలగు సాధారణమగు క్రియలును గలవు. ఇవి దేశ్యములు – అనగా దేశమందుఁ (తెలుఁగుదేశము నందు) పుట్టినవి.

ఇవిగాక మరియొక తరగతికిఁ జెందిన పదములు గలవు. లాంతరు, రోడ్డు, సినీమా మొదలగు ఇంగ్లీషు పదములును, రోజు, జమీందారు, కుర్చి మొదలగు హిందుస్థానీపదము లును తెలుఁగుభాషలో కలిసిపోయి వాడఁబడుచున్నవి. ఇవి యితర దేశములకుఁ జెందినవగుటచే అన్యదేశ్యములని యనఁ బడును. అయినప్పటికిని తెలుఁగుభాషలో పూర్తిగ కలసి పోయి యందరిచేతను ఉపయోగింపబడుచున్నవి. వాడుకలో నుండి, పండితులచే నంగీకరింపఁబడిన యితరదేశ పదములు తెలుఁగులో వాడుట మనభాష కభివృద్ధిని గల్గించును ప్రస్తుత కాలమందు మన కితరదేశములతో ననేక విధముల సంబం ధము గల్గుచున్నది అందుచే కొన్ని యితరదేశ పదములు వాడుట మనకవసరమే.

ఒక యితరదేశపదము తెలుఁగుభాషలో సర్వసాధారణమైపోయినదని నిశ్చయము గల్గినపుడును, కొన్ని యంత్రములు మొదలగువానికి తెలుఁగునందు సరియగు పదములు సాధారణమైనవి లేనపుడును అన్యభాషాపదములను వాడవచ్చును.

ఇట్లు పై విషయములన్నియు కలిపి సంగ్రహముగ నాలోచింపఁగా తెలుఁగు పదములు నాలుఁగు తెగలుగ నేర్పడును. 1. తత్సమములు, 2. తద్భవములు, 3. దేశ్యములు, 4. అన్యదేశ్యములు.

తద్భవపదములకును, దేశ్యపదములకును గలసి 'అచ్చతెనుఁగు' అను పేరు గలదు. అచ్చతెనుఁగులో, అనగా తత్సమములుఁ దోఁగింపకుండ, గ్రంథములను గొందరు తెలుఁగు కవులు వ్రాసియున్నారు. అచ్చతెనుఁగు రామాయణము—(తిక్క–న) యయాతి చరిత్రము (పొన్నగంటి తెలగనార్యుఁడు).

మూఁడవ అభ్యాసము

క్రింది వాక్యములలోని పదములను దిగువ నీయబడిన పట్టికలో నించి వ్రాయుము,

తత్సమములు	తద్భవములు	దేశ్యములు	అన్యదేశ్యములు

1. తోడేలు మిక్కిలి యాకలిగల జంతువు; వృకము వంటి యుదరము గలవాఁడు వృకోదరుఁడు.

2. ఒకనాడు సాయంకాల మగుచుండగా నొకయూరి సత్రములోని కశ్వారూఢుడగు బాటసారి యొకడు వచ్చెను.

3. బాలారత్నమగు నాగాంధారి తన్నుఁగని గారా బముతోఁబెంచిన తలిదండ్రులు దైవసమానులని తలఁచెను.

4. అంధుని వివాహము చేసికొన్న యాగాంధారిని రాచ కన్నియలలోఁ గొందరు పరిహాసముచేయఁజొచ్చిరి.

5. పరాధీనులబ్రతుకు పరమనీచము; వీలయిన నంద రును చులకనఁజేయుదురు.

6. కృత్రిమపు రబ్బరు పాలక్రమరలేకుండ జేయుదురు, గాని యది కష్టసాధ్యము.

7. పైనజెప్పిన నాల్గుద్రవ్యములవలెనే కర్పూరముగూడ నొకచెట్టునుండి వచ్చును

8. జనసామాన్య సుఖముకొరకు ప్రభుత్వమువారు వసూలు చేయు పన్నులు పెక్కుగలవు

౨. ౨౪ - ద్రుతప్రకృతిక పదవిభాగము

తెలుఁగుభాష యందలి పదము లన్నియు (1) కళలు (2) ద్రుతప్రకృతికములు — అని రెండు తెగలుగ విభజింప బడినవి. 'ద్రుతము' లేక 'నకారము' అంతమందు గల పదములు ద్రుతప్రకృతికములు. అట్లు ద్రుతము చివర లేని పదములు కళలనఁబడును. (కొలను, ప్రాఁతవలె పదములందు స్వతస్సిద్ధముగానున్న నకారము ద్రుతము గాదు.)

ఈ విభాగము చాల ముఖ్యమైనది. ఏలయన తెలుఁగు భాషయొక్క తత్వమునుబట్టి పదము లొకదానితో నొకటి కలియును, గనుక యట్టికలయికలో ద్రుతప్రకృతికముల కొక విధమగు మార్పును, కళలకు మరియొక విధమగు మార్పును కలుగును.

ఈ క్రింద చెప్పబోవునవి ద్రుతప్రకృతికములు—

(i) విభక్తి ప్రత్యయములలో ని, ను, ల, చేత, చే, తోడ, తోఁ, కొఱకు, వలన, కంటె, కి, కు, లో, లోఁల, అందు, న;

(ii) భూత తద్ధర్మార్థక ప్రథమ పురుషైకవచన ప్రత్యయములు,

(iii) ఆశీరర్థమున నుపయోగింపబడు ఎడు, త మొదలగునవి;

(iv) నేను, తాను శబ్దములు,

(v) వలె, పోలె, కడు, మిగుల, చేయుచు, వెల్ల మొదలగు నవ్యయములు.

ద్రుతప్రకృతికములు గానివి కళలు.

నాల్గవ అభ్యాసము

క్రింది వాక్యములందలి పదములలో కళలేవో ప్రుత ప్రకృతికము లేవో తెల్పుము.

(i) మనుష్యజన్మము జన్మములలో నెల్ల నుత్తమము, స్వర్గలోక జన్మమైన నట్టిదికాదు. అందు నరజన్మంబున భాగవత మహాత్ములతోడి సమాగమంబు సాటిలేనిది. కావున నా జన్మంబునం బ్రయోజన మెయ్యది? నిరంతరము మీ పాద పరాగంబు సేవించువారికి హరిభక్తి కల్గునన్నఁ జ్రతంబేమి? నీ తోడి సంగమము ముహూర్తమాత్రము లభించినంతనే వా యవివేకము పోవదొడంగె.

(ii) సృష్టివిచిత్రములను తెలిసికొనుటకై క్రొత్త దేశములందు సంచారము చేయుటలోఁ దమ జీవితమును గడపిన మహనీయుల చరిత్ర దెలిసికొనుట యెంతో వింతగొల్పుచుండును. త్రోవయు తెన్నును దెలియని కాఱడవులలో ప్రతిక్షణమును క్రూరమృగములవలన ప్రమాదము గల్గుట కవకాశముండఁగా నాకలిదప్పుల కోర్చి, జ్ఞానాభివృద్ధియే ముఖ్యోద్దేశముగాఁ బెట్టుకొని, సరిక్రొత్త భూములలోఁ దిరుగాడిన వారి సాహసము నిజముగ మెచ్చుకొనదగినదిగ నున్నది. అట్టి ధైర్యశాలుర జీవితకథ నెఱుంగుటవలన నెట్టి వారికైనను అమితోత్సాహము కలుగకమానదు.

భూగోళమునఁ గల యైదు ఖండములందును ఆఫ్రికా ఖండము కొన్ని విషయములలోఁ జాలవిచిత్రమైనది. ఇదిచాల విశాలమగు భూభాగము. కాని చాలకాలము వఱకును

ఈ ఖండమునుగూర్చి వివరముగఁ దెలిసికొనుట కెవరికిని సాధ్యముకాలేదు. ఏలయన నాఫ్రికాయందుగల దట్టమగు నరణ్యములును, ఉత్తరభాగములోఁ జాలభాగ మాక్రమించి యున్న బ్రహ్మాండగు సహారాఎడారియు, ఖండమధ్యమునకు చొరశక్యముగాకుండఁ జేసినవి ఇతరుల కాఫ్రికానుగూర్చి నాలకాలము వఱకు తెలిసికొనుటకు సాధ్యము కాకపోయి నందువలన దీనిని అంధకార ఖండమని కొందఱందురు.

అట్టి చీకటిని తొలగించి జ్ఞానమను వెలుతురు ప్రస రింపఁ జేసినవారిలో డేవిడ్ లివింగ్‌స్టను అగ్రగణ్యుఁడు. స్కాట్లండుదేశమున లనర్క్‌షైర్ జిల్లాలోని బ్లాంటైర్ పట్ట ణమున డేవిడ్ లివింగ్‌స్టను 1813 వ సంఱన మార్చి నెలలో 19 వ తేదీనాఁడు జన్మించెను ఇతని తలిదండ్రులు చాల బీద వారు కనుక పదియేండ్ల వయస్సుననే డేవిడ్ ప్రత్తియంత్ర శాలలోఁ బనిచేయనలసివచ్చెను ఆ దినములలో బాలు రందఱును చనువుకొనవలెనను నలవాటింకను బాగుగ వ్యాపింపలేదు; కాని సాయంకాలమున యంత్రాగారపు పని పూర్తియైనపిదప డేవిడ్ పాఠశాలకుబోయి చదువును వ్రాతయు నేర్చుచుండెను. మగ్గముపైఁ బని చేయుచున్నపుడు పుస్తక మునుగూడ ప్రక్కనుంచుకొని పారములు వల్లెవేయుట యతని కభ్యాసముగ నుండెను. పదునాలుగేండ్ల వయసున ఫ్యాక్టరీని వదలి తన కాలమంతయు విద్యాభ్యాసమునకే వినియోగించి తుదకు గ్లాస్గోవిశ్వవిద్యాలయమున డాక్టరు పరీక్షలోఁ గృతార్థుఁ డయ్యెను.

———

4. కర్తృకర్మార్థకములు

క

1. బాలురు బడిలో పాఠములను నేర్చుకొందురు.
2. ఆ బాలిక యింపగు పాటను పాడుచున్నది.
3. నేఁడు నేనొక క్రొత్తకలమును కొందును.
4. అతఁడు నన్ను కొట్టెను.

ఖ

బడిలో బాలురచే పాఠములు నేర్చుకొనఁబడుచున్నవి.
ఆ బాలికచే నింపగు పాట పాడఁబడుచున్నది
నేఁడు నాచే నొక క్రొత్తకలము కొనఁబడును.
అతనిచే నేను కొట్టబడితిని.

(క) క్రిందనున్న వాక్యములకును, (ఖ) క్రిందనున్న వాక్యములకును అర్థమునందు భేదము లేదు, కాని రూపము నందు భేదము కలదు.

(క) క్రిందనున్న వాక్యములలో కర్త ప్రథమావిభక్తి యందును, కర్మ ద్వితీయావిభక్తియందును నున్నవి.

(ఖ) క్రిందనున్న వాక్యములలో కర్త తృతీయావిభక్తి యందును, కర్మ ప్రథమావిభక్తియందు నుండుటయేగాక క్రియకు బదు అనునది చేరినది.

(క) క్రిందనున్న వాక్యముల రూపమునకు కర్తృకర్మార్థకము అని పేరు. (కర్తరి ప్రయోగము)

(ఖ) క్రిందనున్న వాక్యముల రూపమునకు కర్మార్థకము అనిపేరు. (కర్మణి ప్రయోగము.)

దీనినిఁబట్టి వాక్యముల అర్థము భేదింపకుండ రూపము మార్చి వ్రాయవచ్చునని గ్రహింపఁదగును

అయిదవ అభ్యాసము

క్రింది వాక్యములలో కర్తృర్థకములను కర్మార్థకములుగను, కర్మార్థకములను కర్తృర్థకములుగను మార్చివ్రాయుము.

1. శివాజీ మహారాష్ట్రదేశమున గొప్ప రాజ్యమును స్థాపించెను
2. కుచేలునకు శ్రీకృష్ణునిచే చాలసంపద యొసగబడెను.
3. మనము మంచినీళ్ళ కుపయోగించు చెరువుల నితరవిధ ముల నుపయోగింపఁగూడదు.
4. రాజు దోషులకు తగిన దండనము విధించును.
5. బాలురు ప్రశ్న పత్రములకు జవాబులు వ్రాయు చున్నారు.
6. ఈ పిల్లవాఁడు చాల దెలివిగలవాఁడని నేను తలచు చున్నాను
7. ఈ కాలమున ప్రజలచే వార్తాపత్రిక లెక్కువగ నుప యోగింపఁబడుచున్నవి.
8. కొద్దికాలముక్రిందటివరకు నూతిలోని నీ రెక్కువగ వాడఁబడుచుండెడిది.

———

5. క్రియల రూపములు

'పలుకు' అను క్రియకు భూత, వర్తమాన, భవిష్యత్, శుద్ధర్మకాలములో కర్త్రర్థక, కర్మార్థక రూపములు చూపఁ బడుచున్నవి.

కర్త్రర్థకము.

భూతకాలము

	ఏకవచనము	బహువచనము
ప్ర-పు	(వాడు) పలికెను	(వారు) పలికిరి
మ-పు	(నీవు) పలికితివి	(మీరు) పలికితిరి
ఉ-పు	(నేను) పలికితిని	(మేము) పలికితిమి

వర్తమానకాలము

ప్ర-పు	పలుకుచున్నాడు	పలుకుచున్నారు
	(పలుకుచున్నది)	(పలుకుచున్నవి)
మ-పు	పలుకుచున్నావు	పలుకుచున్నారు
ఉ-పు	పలుకుచున్నాను	పలుకుచున్నాము

భవిష్యత్కాలము

ప్ర-పు	పలుకఁగలఁడు	పలుకఁగలరు
	(పలుకఁగలదు)	(పలుకఁగలవు)
మ-పు	పలుకఁగలవు	పలుకఁగలరు
ఉ-పు	పలుకఁగలను	పలుకఁగలము

క్రియ ల రూ ప ము లు

త ద్ధ ర్మ కా ల ము

	ఏకవచనము	బహువచనము
ప్ర-పు	పలుకును	పలికెదరు
మ-పు	పలికెదవు	పలికెదరు
ఉ-పు	పలికెదను	పలికెదము

కర్మార్థకము

భూ త కా ల ము

ప్ర-పు	పలుకఁబడెను	పలుకఁబడినవి
మ-పు	పలుకఁబడితివి	పలుకఁబడితిరి
ఉ-పు	పలుకఁబడితిని	పలుకఁబడితిమి

వ ర్త మా న కా ల ము

ప్ర-పు	పలుకఁబడుచున్నాఁడు (పలుకఁబడుచున్నది)	పలుకఁబడుచున్నారు (పలుకఁబడుచున్నవి)
మ-పు	పలుకఁబడుచున్నావు	పలుకఁబడుచున్నారు
ఉ-పు	పలుకఁబడుచున్నాను	పలుకఁబడుచున్నాము

భ వి ష్య త్కా ల ము

ప్ర-పు	పలుకఁబడఁగలఁడు (పలుకఁబడఁగలదు)	పలుకఁబడఁగలరు (పలుకఁబడఁగలవు)
మ-పు	పలుకఁబడఁగలవు	పలుకఁబడఁగలరు
ఉ-పు	పలుకఁబడఁగలను	పలుకఁబడఁగలము

తద్ధర్మకాలము

	ఏకవచనము	బహువచనము
ప్ర-పు	పలుకఁబడును	పలుకఁబడుదురు (పలుకఁబడును)
మ-పు	పలుకఁబడుదును	పలుకఁబడుదురు
ఉ-పు	పలుకఁబడుదును	పలుకఁబడుదుము

ఆరవ అభ్యాసము

క్రింద జెప్పబడిన క్రియలకు రూపనిష్పత్తి చేయుము. (కాల, పురుష, వచనములనుబట్టి యేర్పడు రూపములు వ్రాయుము.)

తిను, వ్రాయు, రక్షించు, అమ్ము, పోవు, చదువు, ఆడు, పరుగెత్తు.

---

6. అసమాపకక్రియలలోని తరగతులు

చేయుట-చేయుచున్-చేసి-చేయన్-చేసినన్
వ్రాయుట-వ్రాయుచున్-వ్రాసి-వ్రాయన్-వ్రాసినన్
చదువుట-చదువుచున్-చదివి-చదువన్-చదివినన్.

పై యుదాహరణములలో నన్నియు అసమాపకక్రియలేగాని, ఒక్కొక క్రియకే అనేకమగు అసమాపకక్రియారూపములు గలవనియు, ఒక రూపమునకును, మరియొక రూపమునకును అర్థమున భేదముగలదనియు గ్రహింపవచ్చును.

చేయుట, వ్రాయుట, చదువుట మొదలైనవి భావార్థకములు.

చేయుచున్, వ్రాయుచున్, చదువుచున్ మొదలైనవి శత్రర్థకములు.

చేసి, వ్రాసి, చదివి మొదలైనవి క్త్వార్థకములు.

చేయన్, వ్రాయన్, చదువన మొదలైనవి తుమున్నాద్యర్థకములు.

చేసినన్, వ్రాసినన్, చదివినన్ మొదలైనవి చేదాద్యర్థకములు

వీడవ అభ్యాసము

వంచు, పరుగెత్తు, పరీక్షించు; తిను, జీవించు, అమ్ము

పై క్రియలకు భావార్థక శత్రర్థక, క్త్వార్థక, తుమున్నాద్యర్థక, చేదాద్యర్థక రూపములు వ్రాయుము.

ఎనిమిదవ అభ్యాసము

క్రింది వాక్యములలోని అసమాపక క్రియలు ఈ పాఠమునఁ జెప్పిన యే తెగకుఁ జెందునో తెల్పుము:—

1. సత్యము పల్కుట యెల్లకాలములందును శ్రేయస్కరము.
2. పాఠశాలగంట మ్రోగగనే బాలురు ఆడుచు పాడుచు నిండ్లకుఁ బోవుచున్నారు

3. శ్రమపడి చదివిన ఫలితమేల కలుగదు?

4. భారతదేశమును లోకమునందు కీర్తి బొందజేయుటకు మన నాయకులు మిగుల కృషి సల్పుచున్నారు.

5. మన పరిసరములు శుభ్రముగ నుంచుకొనుటకు మన మన్నివిధముల యత్నింపవలెను.

---

7. విరామ చిహ్నములు

న్యూనబిందువు ; అనుకరణచిహ్నము ; కుండలీకరణము.

1. రాముడిట్లనెను :—"గోపాలా ! నీవు నాకు మహోపకారము చేసితివి ; నీకు నేనెంతయు కృతజ్ఞుడను."

2 నీవు నాకు (నిన్ననిచ్చిన రెండురూపాయలును పోగా) ఇంకను మూడురూపాయ లీయవలెను.

పై వాక్యములలో కొన్ని విరామచిహ్నములు గమనింపవచ్చును.

— ఇది న్యూనబిందువు అనబడును (కోలన్). పై వాక్యముతో సంబంధించిన యొక వాక్యము పిదప ఈ గుర్తు నుపయోగింతురు.

"" — దీనికి అనుకరణ చిహ్నమని పేరు. (కొటేషను గుర్తు) ఒకడు చెప్పినమాటలను అట్లే తిరిగి చెప్పినపుడు ఆ మాటలకు మొదటను, చివరను, అనుకరణ చిహ్నము నుంచవలెను.

( )—ఇది కుండలీకరణము (బ్రాకెట్లు). ఒక విషయమును స్పష్టపరచుటకై దానికి సంబంధించిన మరియొక విషయమును తెల్పు మాటలు కుండలీకరణములో నుంచఁబడును.

తొమ్మిదవ అభ్యాసము

క్రింది వాక్యమును సరియగు విరామచిహ్నము లుంచి తిరిగి వ్రాయుము :—

పాండుకుమారుల జూచి పాంచాలదేశపురాజు ధర్మరాజుతో నిట్లనెను అయ్యో మీరు క్షత్రియులా బ్రాహ్మణులా మంత్రసిద్ధులా లేక ద్రౌపదిని పరిగ్రహించుటకు స్వర్గమునుండి దిగిన దేవతలా

---

8. శబ్దలక్షణము - క్రియలు

శ్రీరాముఁడు సీతను వెదకుచు ఘోరమగు నరణ్యములలో దిరుగుచుండెను అతనికి కిష్కింధలో వానరుల స్నేహము లభించెను. వానరశ్రేష్ఠుడగు హనుమంతుఁడు శ్రీరాముగబోయి లంకలోనున్న సీతనుజూచి యా వృత్తాంతమును రామున కెఱిగించెను.

పై వాక్యములలోని క్రింద గీతలు గీచిన పదములకు శబ్దలక్షణము చూపఁబడుచున్నది. దీని నుదాహరణముగఁ గొని శబ్దలక్షణ మభ్యసింపవచ్చును. (నామవాచకములు,

సర్వనామములు, అవ్యయములు, క్రియలు-వీని శబ్దలక్షణము వాయు క్రమము క్రిందివానివలనఁ దెలియును.)

1. శ్రీరాముఁడు :—సంజ్ఞానామవాచకము, పుంలింగము, ఏకవచనము, ప్రథమావిభక్తి, తిరుగుచుండెను అను క్రియకు కర్త.

2. సీతను :—సంజ్ఞానామవాచకము, స్త్రీలింగము, ఏక వచనము, ద్వితీయావిభక్తి, వెదకుచు అను నసమాపక క్రియకు కర్మ.

3. వెదకుచు :—వెదకు అను ధాతువు. సకర్మక క్రియ, అసమాపకము, శత్రర్థకము, శ్రీరాముఁడు అను నామ వాచకముతో నన్వయము.

4. ఘోరమగు :—విశేషణము, అరణ్యము అను నామ వాచకముయొక్క గుణమును తెల్పుచున్నది

5. తిరుగుచుండెను :—తిరుగు అను ధాతువు. అకర్మక క్రియ, భూతకాలము, ప్రథమపురుష, ఏకవచనము, శ్రీరాముఁడు అను కర్తతో నన్వయము.

6 అతనికి :—పురుషబోధక సర్వనామము ప్రథమ పురుష, పుంలింగము, ఏకవచనము, షష్ఠీవిభక్తి, శ్రీరాముఁడు అను నామవాచకమునకు బదులుప యోగింపఁబడినది.

7. కిష్కింధలో.—సంజ్ఞా నామవాచకము, నపుంసక లింగము, ఏకవచనము, షష్ఠీవిభక్తి, లభించెను అను క్రియతో నన్వయము.

8. శ్రీఘ్రముగ :—లాక్షణికావ్యయము, పోయి అను క్రియయొక్క యర్థమును వివరించుచున్నది.

9. వృత్తాంతమును :—జాతి నామవాచకము, నపుంసక లింగము, ఏకవచనము, ద్వితీయావిభక్తి, ఎఱిగించెను అను సకర్మకక్రియకు కర్మ.

10. ఎఱిగించెను :—ఎఱుగు ధాతువు సకర్మక క్రియ, భూతకాలము, ప్రథమపురుష, ఏకవచనము, హను మంతుఁడను కర్తతో నన్వయము.

పదియవ అభ్యాసము

క్రింది వాక్యములలో గీతలు గీచిన పదములకు శబ్ద లక్షణము వ్రాయుము.—

1. ఆ పటముఁజూచి యందరాశ్చర్య నిమగ్నులై రవివర్మ చిత్రకళానైపుణ్యమును వెనోళ్ళఁ బొగడిరి.

2. ఒక కొయ్యతొట్టె యడుగున జిగురుమట్టి కలిపి పూసి దానిలో సగము వరకు నీరుపోయుదురు.

3 కనుక ప్రభువు లతిజాగరూకతతో సొమ్ము ఖర్చుపెట్టి యవసరమగు సొమ్మునే ప్రజలనుండి తిసికొనవలెను.

9. ప్రత్యక్ష పరోక్ష సంభాషణలు

క

1. రాముఁడు కృష్ణునితోఁ నిట్లనెను—"నీవు మీయూరి నుండి యెప్పుడు వచ్చితివి?"
2. "అమ్మా! మే మొక భిక్ష తెచ్చితి" మని భీమార్జునులు కుంతికి నివేదించిరి.

ఖ

కృష్ణుడు అతని యూరినుండి యెప్పుడు వచ్చినదియు తెలుపఁగోరుచు రాముఁడు ప్రశ్నించెను.

భీమార్జునులు తమ తల్లితో దామిద్దరొక భిక్షను దెచ్చిన యంశము నివేదించిరి.

పైన 'క' క్రిందనున్న వాక్యములను 'ఖ' క్రింద నున్న వాక్యములను గమనింపుము.

మొదటి వాక్యములో రాముఁడు కృష్ణునితోఁ జెప్పిన వాక్యము అతఁడు చెప్పినట్లుగనే అతని మాటలలోనే 'క' క్రింద వ్రాయబడినది, కాని 'ఖ' క్రింద రాముఁడు కృష్ణుని అడిగిన ప్రశ్నసారము నితరులు చెప్పినట్లు వ్రాయబడినది. 'క' క్రిందనున్న వాక్యమునకును 'ఖ' క్రిందనున్న వాక్యమునకును వ్రాయబడినరీతిలో భేదమున్నను అర్థమునందు భేదము లేదు.

అట్లే రెండవ వాక్యమునందును 'క' క్రింద భీమార్జునులు తల్లితో జెప్పినమాటలు ప్రత్యక్షముగఁ దెలుపబడినవి.

'ఖ' క్రింద భీమార్జునులు తమ తల్లితోఁ జెప్పిన వాక్యపు సారాంశము తెలుపఁబడినది.

ఒకరు చెప్పిన వాక్యములు చెప్పినట్లుగనే తెల్పుట ప్రత్యక్ష సంభాషణ మనఁబడును. అటులఁగాక ఒకఁడు చెప్పిన వాక్యముల సారమును తెలుపుట పరోక్షసంభాషణ మనఁబడును.

సంభాషణలోని వాక్యములు ప్రత్యక్షముగాఁ దెల్పునపుడు ఆ వాక్యములు అనుకరణచిహ్నమున నుంచవలెను; పరోక్షముగాఁ జెప్పునపు డాచిహ్న మవసరము లేదు.

ప్రత్యక్ష సంభాషణమును పరోక్ష సంభాషణముగా మార్చి వ్రాయవచ్చును అట్లు మార్చుటలో నవసరమగు కొన్ని మార్పులు చేయవలసియుండును గాని యర్థము భేదింప రాదు.

పదునొకండవ అభ్యాసము

క్రింది ప్రత్యక్ష సంభాషణ వాక్యములను పరోక్ష సంభాషణగ మార్చి వ్రాయుము :—

1. ఉపాధ్యాయుఁడు విద్యార్థితోఁ నిట్లనెను :— నీవు పారము లన్నిటినిఁ జదువుకొని వచ్చితివా?" విద్యార్థి యిట్లు ప్రత్యుత్తరమిచ్చెను.— "అన్నియు జదువుటకు వ్యవధి చాలలేదు అయిదు పారములు చదివితిని, మూఁడు చదువలేదు."

2. మిత్రమా! వరము ఫలించుచున్నదా?" యని దివ్యపురుషుఁడు కాంచనకాముని ప్రశ్నించెను. "నేను

నిర్భాగ్యుడను, దురాశచే నా జీవితమును పాడుచేసి కొంటిని" అని యాతఁడు బదులుచెప్పెను.

3. ద్రోణుని జూచి యేకలవ్యుఁడు నమస్కరించి యిట్లనెను.—"ఆచార్యా! మిమ్మాశ్రయించియే యీవిద్యనేర్చితిని గురుదక్షిణ గోరుము, సంతోషముతో నిచ్చెదను." "వత్సా! నీ భక్తికి మెచ్చితిని, నీ కుడిచేతి బొటనవ్రేలిని నాకు దక్షిణగా నిచ్చిన సంతసింతును." అని ద్రోణుడనెను.

---

10. సంధులు

(i) సంస్కృత సంధులు

(క) 1. రామాజ్ఞ = రామ + ఆజ్ఞ

2. మునీంద్రుఁడు = ముని + ఇంద్రుడు

3. పిత్రృణము = పితృ + ఋణము

పైనఁ జూపబడినవి సంస్కృత పదములు మొదటి పదమగు రామ అను పదము చివరనున్న అకారము తర్వాత రెండవపదము మొదటనున్న 'ఆ' అను నక్షరము రాగా రెండును కలసి 'రామాజ్ఞ' యని 'ఆ' వచ్చినది. ఇట్లే 2 లో 'ముని' లో చివర 'ఇ' కారము తర్వాత 'ఇంద్రుడు' అను పదములోని 'ఇ' కారమురాగా 'ఈ' యని దీర్ఘము వచ్చినది 3 లో ఉకారము తర్వాత 'ఋ' కారమురాగా రెండును కలసి

'భానూదయము' అని 'ఊ' కారము వచ్చినది. 5 లో ఋకారము తర్వాత ఋకారము రాగా 'ఋూ' వచ్చినది.

దీనినిబట్టి ఒక యచ్చుతర్వాత అయచ్చే వచ్చినచో దీర్ఘము వచ్చునని తెలియుచున్నది. సమానమైన వర్ణములు లేక సవర్ణములకు దీర్ఘమువచ్చును. ఇది సవర్ణదీర్ఘసంధి. సంస్కృత సంప్రదాయము

(తెలుఁగులో నిట్టిస్థలములందు వచ్చు సంధి కార్యమునకును సంస్కృత సంధికార్యమునకును భేదము గమనింపదగును)

(ఖ) 1. రమేశుఁడు=రమా+ఈశుఁడు

2 సూర్యోదయము=సూర్య+ఉదయము

1 లో మొదటి పదము చివరి 'అ' కారము తర్వాత 'ఈ' కారము వచ్చినపుడు సంధిలో రమేశుఁడు అనుదానిలో 'ఏ' కారము వచ్చినది.

2 లో మొదటి పదము చివరి 'అకారము తర్వాత రెండవపదము మొదటనున్న ఉకారము వచ్చిన రెండును కలసి 'సూర్యోదయము' అని ఓకారము వచ్చినది.

సంస్కృతమునందు అకారము తర్వాత ఇకారము వచ్చిన నారెండింటికిబదులు 'ఏ' కారమును, 'అ' కారము తర్వాత ఉకారము వచ్చిన రెండును కలిసి 'ఓ' కారమును వచ్చును. దీనినే గుణసంధి యందురు

(ఱ) 1. భీష్మైకాదశి = భీష్మ + ఏకాదశి

2. పాపౌఘము = పాప + ఓఘము

పై వానినిఁబట్టి అకారము తర్వాత ఏకారమువచ్చిన వానికిబదులు 'ఐ' 'యును' ఓకారము వచ్చిన 'ఔ'ను వచ్చునని తెలియుచున్నది. ఇది వృద్ధిసంధి యనఁబడును.

పండ్రెండవ అభ్యాసము

క్రింది పదములలో సంధుల విడఁదీసి వ్రాయుము —

చక్రానలము; గురూత్తముఁడు, మునీశ్వరుఁడు, గణేశ్వరుఁడు; సూర్యాస్తమయము; చంద్రోదయము; దైత్యేంద్రుడు, వివాహమహోత్సవము; సులభోపాయము, గణనార్హము, అభీష్టము, జనకాత్మజ; భూమీశ్వరుఁడు.

(ii) తెనుఁగు సంధులు

(l) ఉకారసంధి

(అ) 1. చేయునతఁడు =

చేయు + అతఁడు చేయు + న్ + అతఁడు)

2. వ్రాయునతఁడు =

వ్రాయు + అతఁడు (వ్రాయు + న్ + అతఁడు)

పై వానిలో 'చేయు' 'వ్రాయు' అనువానిలోని చివరి 'ఉ' కారముతర్వాత అచ్చునచ్చినపుడు మధ్య నకారము వచ్చి చేరినది గమనింపవచ్చును

ఇట్టిస్థలములలో చేయు, వ్రాయు, అనునవి విశేషణములు చేయుటనిని చేయుచున్నవి. కాని యవి క్రియలు. చేయునతఁడు అనగా చేయునట్టి యతఁడని యర్థము.

క్రియావిశేషణములలోని చివర ఉకారము తర్వాత అచ్చువచ్చిన మధ్యనకారము వచ్చి చేరును.

(ఆ) చిట్టిలుక = చిఱు+ఎలుక

నట్టేరు = నడు+ఏరు

నిట్టూర్పు = నిడు+ఊర్పు

పైవానిని గమనించిన కొన్ని శబ్దముల చివరి ఉకారము తర్వాత అచ్చువచ్చినపుడు ద్విత్వటకారము వచ్చినదని గమనింపవచ్చును.

చిఱు, కడు, నడు, నిడు—శబ్దముల తర్వాత నచ్చు వచ్చినచో ఆ శబ్దములలోని అకారముగాని, డకారముగాని పోయి వానికిబదులు ద్విత్వటకారము వచ్చునని దీనినిబట్టి తెలియుచున్నది.

(2) ఇకార సంధి

(అ) చేసియడిగెను = చేసి+(య్)+అడిగెను

వచ్చియిచ్చెను = వచ్చి+(య్)+ఇచ్చెను

పోయియుండెను = పోయి+(య్)+ఉండెను

చేసి, వచ్చి, పోయి మున్నగునవి క్త్వార్థకములు. వీని చివరి ఇకారమున కచ్చుపరమగునపుడు సంధిరాదు; సంధి రానిచో యడాగమము (యకారము ఆగమముగ) వచ్చును.

(ఆ) ఏమడిగెను; ఏమియడిగెను = ఏమి+అడిగెను

మఱేమి? మఱియేమి? = మఱి+ఏమి?

రామునికిచ్చెను, రామునికినిచ్చెను = రామునికిన్ + ఇచ్చెను
ఏదిచ్చెను? ఏదియిచ్చెను? = ఏది + ఇచ్చెను?

పై పదములలో ఇకారసంధి వైకల్పికముగా జరిగినదని స్పష్టమగుచున్నది అనఁగా సంధిచేసినఁ జేయవచ్చును, లేనిచో మానవచ్చును.

ఏమ్యాదుల ఇకారమునకు సంధి వైకల్పికము.

(ఏమి, మఱి, కిన్, అది, ఇది, ఏది మొదలైనవి
ఏమ్యాదులు లేక 'ఏమి' మొదలగునవి.)

(ఇ) వండితివనెను = వండితివి + అనెను
పోయితిరెటకు = పోయితిరి + ఎటకు

వండితివి, పోయితిరి మొదలగునవి మధ్యమపురుష క్రియలు; వానిచివరి ఇకారమున కచ్చు పరమగునప్పుడు సంధి నిత్యము.

(ఈ) చూచితిమందఱము, చూచితిమియందఱము = చూచితిమి + అందఱము
వ్రాసిరిపుడు, వ్రాసిరియిపుడు = వ్రాసిరి + యిప్పుడు

'చూచితిమి' ఉత్తమపురుషక్రియ. 'వ్రాసిరి' ప్రథమపురుషక్రియ. ప్రథమ, ఉత్తమపురుషక్రియల ఇకారమునకు సంధి వైకల్పికము

పదమూడవ అభ్యాసము

క్రింది వాక్యములలో గీతలు గీచినచోట్ల సంధులు విడదీసి వ్రాయుము.—

గంగానది యాకాశమునఁ బుట్టి మొదట శివునిశిరస్సు మీఁదఁబడి యచ్చటనుండి హిమవత్పర్వతముమీఁదఁబడెననియు నటనుండి భూమిమీఁదికి వచ్చెననియు బురాణేతిహాసములు నుడువుచున్నవి ఈ కారణముచే నామంచుకొండ పరమ పావనమైనదని హిందువులందఱు విశ్వసింతురు. పుణ్యక్షేత్రములనేకములీ పర్వతము మీఁదఁగలవు. కేదారక్షేత్రము మున్నగునానేక క్షేత్రము లిచట నున్నవి. గంగానది యీ పర్వతమునందే జనించినది.

(3) త్రిక సంధి

(ఆచోటు) అచ్చోటు=ఆ+చోటు
(ఈతఱి) ఇత్తఱి=ఈ+తఱి
(ఏకాలము) ఎక్కాలము=ఏ+కాలము.

ఆ, ఈ, ఏ—అనువానికి చోటు, తఱి, కాలము అను పదములు పరమైనపుడు కొన్నిమార్పులు వచ్చినవని పైయుదాహరణల వలన గమనింపవచ్చును.

'చోటు' లో చో కును, 'తఱి' లో తా కును, కాలములో కా కును, ద్విత్వము వచ్చినది; ఆ, ఈ, ఏలకు హ్రస్వము వచ్చినది.

ఆ, ఈ, ఏలకు త్రికము అనిపేరు త్రికము మీది కొన్ని హల్లులకును, కొన్ని అచ్చులకును, ద్విత్వమును త్రికమునకు హ్రస్వమును అగును.

(ఙ, ర, ళ, మ, స, హ లకును, సంయుక్తాక్షరముల కును ఇట్టి మార్పురాదు).

పదునాల్గవ అభ్యాసము

క్రింది వాక్యములలో క్రింద గీతలుగలచోట్ల సంధులు విడదీసి వ్రాయుము :—

1. బలిచక్రవర్తి యవ్వామనుంగనుఁగొని యెచ్చోట నుండి మీరాక యని అడిగెను.

2 బాలురందఱు నయ్యింద్ర చాపముంజూచి మిగుల నానందించిరి.

3. మొసలితోఁ బోరిడస్సి యక్కరిరాజి త్తతి నారాయణుండే నాకుదిక్కు. అతఁడే ననుఁ బ్రోవకున్న నె నెచ్చోటకుఁ బోవువాడనని యాక్రోశించెను.

4. ఎక్కాలంబునను సత్యమేజయించు; నిత్తాపసియెన్ని యిమ్ములఁ బల్టనను నేను సహింతునని హరిశ్చందుఁడు తలఁచెను.

5. 'ఇమ్మానిని పరమసాధ్వి; యీమె యెద్దానినిఁగోరిన నద్దానినిఁ బడయఁగలము' అని యముఁడు సావిత్రినిఁ జూచి తలఁపసాగెను.

(4) గసడదవాదేశసంధి

(అ) వాడుగొట్టె = వాడు + కొట్టె
ఇతడుజూచె = ఇతడు + చూచె
ఎవడుడక్కరి = ఎవడు + టక్కరి
పండుదినెను = పండు + తినెను
రాజువలికె = రాజు + పలికె

పై వానిని జూచినచో మొదటిపదములన్నియు ప్రథమా విభక్తిలో నున్నవనియు వానితర్వాత వచ్చు క, చ, ట, త, ప అను హల్లులకు క్రమముగా గ, స, డ, ద, వ అనుహల్లులు వచ్చినవనియు తెలిసికొనవచ్చును. ఇట్టిది వైకల్పికముగ వచ్చును.

ఇట్టిమార్పు తెనుఁగుపదములకేగాని సంస్కృతపదములకు రాదు. వాడు + కంసారి అన్నపుడు వాడు గంసారియని కాదు. ఏలయన కంసారియన్నది సంస్కృతపదము. తెలుగు పదముల మొకటి క, చ, ట, త, ప లకే గ, స డ, ద, వలు వచ్చిన రావచ్చును.

ఈ యుదాహరణములనుబట్టి సంధి యనునది అచ్చులకేగాక హల్లులకుగూడ గల్గునని తెలిసికొనవచ్చును.

11. సమాసములు

	క	ఖ
1.	చెరువునీరు	చెరువునందున్న నీరు
2.	అన్నదమ్ములు	అన్నయు, తమ్ముఁడును– (అన్నలును, తమ్ములును)
3.	సత్యభాషణము	సత్యమైనభాషణము
4.	పీతాంబరుఁడు	పీతమైన అంబరము కలవాఁడు

పైన 'క' క్రిందనున్నవానికి 'ఖ' క్రిందనున్నవానికిని భేదము చూడవచ్చును. అర్థమునందు రెండును సమానమే. కాని రూపమునందు భేదమున్నది. 'క' క్రింద నున్నవి క్లుప్త మగు రూపములై కొంత యర్థము నిముడ్చుకొని యున్నవి 'ఖ' క్రింద నున్నవి యర్థమును వివరించి తెల్పుచున్నవి 'క' క్రింద నున్నవి యర్థము నిముడ్చుకొనుటలో నొక పద ముతో మరియొకటి కలిసిపోయినది "ఖ" క్రింద నున్న పద ములు విడివిడిగ నున్నవి.

ఇట్లు వేర్వేరు పదముల యర్థమును తమలో నిముడ్చు కొని కలసిపోయి ఒకేపదముగ నేర్పడిన పదసమూహము (రెండుగాని, రెండుకంటె నెక్కువగాని) నకు సమాసమని పేరు.

సమాసములు సంస్కృతభాష ననుసరించియే తెలుఁగు లోనికి వచ్చినవి సమాసములుగ నేర్పడిన సంస్కృత పద ములు తెలుఁగున వాడఁబడుచున్నవి. తెలుఁగుపదములకును

సంస్కృత పద్ధతి ననుసరించియే సమాసములు చేయఁబడు చున్నవి

పదునైదవ అభ్యాసము

క్రింది వానిలో నేవి సమాసములో యేవికావో తెల్పుము.

స్వగృహము ; వెట్టికోపము ; చెవులమీద ; రెండు కొమ్ములు ; వనమునందుండు మృగములు , ఉత్తరప్రత్యుత్తరములు , నృపసంబంధమైన క్రొవ్వు ; మొట్టమొదట , పగడపు గుట్టలు , సముద్రముయొక్క తరంగములు , మనుష్యనిర్మితములు , శీతలమగు నీరు , కొంత లాభము , అమృతబిందువులు , మాతృదేశాభివృద్ధులు , నశించిన యిల్లు చెప్పులోని రాయి , శివనానందకరమగు గానము.

పదునారవ అభ్యాసము

క్రింది వానిని సమాసములుగ కలిపి చెప్పుము.

శీతలమైన ప్రదేశములు , భూమికి మధ్యనున్న రేఖ : అక్కయును చెల్లెలును ; బంగారముతో చేయఁబడిన యుంగరము , ఇంటికి అల్లుఁడు ; లేతగానున్న కాయలు ; భోగమునకు యోగ్యము ; పరీక్ష చేయు అధికారులు ; హిందూదేశము నందలి జనులు ; పాండురాజు సంతతివారు ; ఏకమగు గర్భమున జనించినవారు ; చక్రము పాణియందుఁ గలవాఁడు ; వృకముపంటి ఉదరము గలవాఁడు , జనులకు అధిపుఁడు , కృష్ణుఁడును బలరాముఁడును ; సత్యమగు శీలము గలవారు.

పదునేడవ అభ్యాసము

క్రింది సమాసములను విడి పదములుగ వ్రాయుము.

ప్రజాసౌఖ్యము ; కీడుమేళ్ళు ; భగవదనుగ్రహము, పూర్ణరాజభక్తి ; పద్మగర్భుడు ; శరీరపుష్టి, సరసాలాపములు ; ముఖ్యపట్టణము ; కోపచిహ్నములు.

12. సమాసములలోని భేదములు

	క	ఖ
(i) 1.	బంగారపుటుంగరము	– ఒంగారముతోఁ జేయబడిన ఉంగరము.
2.	కృష్ణాశ్రితుఁడు	= కృష్ణుని ఆశ్రయించినవాఁడు
3.	ఆతపత్రుఁడు	= ఆతపముచే (ఎండచే) త్రప్తుడు
4.	దేవరమేలు	= దేవరకొరకు మేలు
5.	దొంగభయము	= దొంగవలన భయము
6.	ఎలుకపిల్ల	= ఎలుకయొక్క–పిల్ల
7.	మాటనేర్పరి	= మాటయందు నేర్పరి

పైన గల పదములలో 'క' క్రిందనున్నవి సమాసపదములు. 'ఖ' క్రిందనున్నవి వ్యస్తపదములు (విడిగానున్న పదములు)

ఈసమాస పదములలో చివరి పదముయొక్క– అర్థము ప్రధానముగా నున్నదని గ్రహింపవచ్చును.

1. బంగారపుటుంగరము ఎక్కడనో పడిపోయినది—అనునపుడు సమాసములోనున్న రెండు పదములలోను చివరి పదము (ఉంగరము) 'పడి పోయినది' అను క్రియతో నన్వయించియున్నది.

2. కృష్ణశ్రీతుఁ డాపదలనుండి రక్షణను పొందును—అనునపుడు సమాసపదములో చివరి పదమగు శ్రీతుఁడు (ఆశ్రయించినవాఁడు) అనుపదము 'పొందును' అను క్రియతో నన్వయించియున్నది.

ఇట్లే పైనఁజెప్పిన మిగిలిన సమాసములను వాక్యములలో నుపయోగించినపుడు స్పష్టమగును వాక్యమున క్రియతో నన్వయించు పదము ప్రధానపదమనఁబడును. పై సమాసములలో చివరి పదము ప్రధానముగానున్నది. కనుక ఇవి తత్పురుష సమాసములు.

చివరిపదము ప్రధానముగాఁగలది తత్పురుష సమాసము.

పై సమాసములలో మరియొక విషయము గమనింపవచ్చును. సమాసపదముల అర్థము విడఁదీసి చెప్పినపుడు ప్రథమావిభక్తి, ద్వితీయావిభక్తి మున్నగు ఏడు విభక్తుల ప్రత్యయములను ఒక్కొక ఉదాహరణలోఁ జూడనగును. కనుక తత్పురుష సమాసములు ఏడు విధములు—ప్రథమా తత్పురుష, ద్వితీయా తత్పురుష, తృతీయా తత్పురుష, చతుర్థీ తత్పురుష, పంచమీ తత్పురుష, షష్ఠీ తత్పురుష, సప్తమీ తత్పురుష.

పదునెనిమిదవ అభ్యాసము

మీ వాచక పుస్తకములోని పారమునుండి తత్పురుష సమాసములలో నేమవిధములకును ఒక్కొకదానికి మూడేసి ఉదాహరణముల నెంచి వ్రాయుము.

(ii) 1. మంచిబాలుఁడు =మంచివాఁడైన బాలుఁడు
2. బంగారపుటుంగరము =బంగారముతోఁ జేయఁబడిన యుంగరము
2. మృదువచనము =మృదువగు వచనము
4. లేతకొమ్మ =లేతదగు కొమ్మ
5 రక్తవస్త్రము =రక్తమగు (ఎఱ్ఱదగు) వస్త్రము (బట్ట)

పై సమాసములలో మొదటి పదము రెండవ పదము యొక్క గుణమును తెల్పుచున్నది. అట్టివి కర్మధారయ సమాసము లనబడును. ఈ సమాసములలో మొదటి పదము ప్రథమావిభక్తిలో నుండును. కనుక ప్రథమా తత్పురుష యగును కాని కర్మధారయ సమాసమనియే (ప్రథమా తత్పురుష సమాసమును) వాడుట యాచారము.

(iii) 1. అన్నదమ్ములు =అన్నయును తమ్ముఁడును
2 రామకృష్ణగోవిందులు =రాముఁడును, కృష్ణుఁడును గోవిందుఁడును
3. లాభనష్టములు =లాభమును, నష్టమును
4. దయాసత్యశౌచములు =దయయు, సత్యమును, శౌచమును

పై సమాసములలో ఒక్కొక్కదానియందు గల పదము లన్నియు ప్రధానమైనవే. అందుచే నిట్టిసమాసములు ద్వంద్వ సమాసము లనఁబడును

(iv) 1. చక్రపాణి =చక్రము చేతియందుగలవాఁడు
2. ముక్కంటి =మూఁడు కన్నులు గలవాఁడు
3. జితేం దియుఁడు =జయింపఁబడిన ఇంద్రియములు గలవాఁడు
4 పీతాంబరుఁడు =పీతమగు (పచ్చని) అంబరము (వస్త్రము) గలవాఁడు

పై సమాసముల యొక్క యర్థమును గమనించిన నా సమాసపదము వలన నొకానొకఁడు స్ఫురించుచున్నాఁడు. చక్రము చేతియందు గలవాఁడు విష్ణువు. మూఁడు కన్నులు గలవాఁడు శివుఁడు ఇట్లు సమాసపదముయొక్క యర్థమువే నితరు డొకఁడు స్ఫురించినచో నిట్టివి బహువ్రీహిసమాసము లనఁబడును.

పందొమ్మిదవ అభ్యాసము

క్రింది వేసమాసములో తెల్పుము —కారణము గూడ నుదహరింపుము.

కలహాజనకము; భరతశత్రుఘ్నులు, మహాత్ముఁడు; భూకంపము; దుర్వారప్రతాపము, అంబికాంబాలికలు; అగ్నిప్రవేశము, ప్రియమిత్రుఁడు, జగురుమట్టి, కీడుమేళ్ళు; ఇంటిగుట్టు, చక్రాకారము, పగడపుదీవులు, చీకటిగది, మహాధ్వని; రక్తసిక్తము; సుగ్రీవుఁడు; రంపపుఁబొడి; కాల

విలంబనము; సరోజము, చతురోక్తులు, అచ్చరలేమలపిండు, శరణాగతరక్షణ ; శుద్ధవాయువు ; సుకవీంద్రగోష్ఠి.

ఇరువదియవ అభ్యాసము

క్రింది సమాసములలోని పదముల సర్థయుక్తముగ విడదీయుము. (ఇట్లు చేయుటకే విగ్రహవాక్యములు చెప్పుట యనికూడ: జెప్పుదురు) శత్రుశేషము ; పంకజాక్షుడు; మహీపాలుడు ; సంసారసాగరము ; హిమాలయము ; కాకకూర్మములు ; ముద్దుకొడుకు ; విద్యావయోరూపగుణములు అమోఘబాణము , మన్నోవల్లభుడు ; నెమ్మది , రాయంచ పక్షహీనుడు ; జలపానము , కంబుగీవుడు ; బలాధికుడు ఖేదమోదములు.

---

13. పరిచ్ఛేదము

ఒక విషయమును గూర్చి మనకుగల్గు భావములను ప్రకటించు కొలదివాక్యముల సముదాయమునకు పరిచ్ఛేద మని పేరు. వ్యాసములు (వచనరచన) వ్రాయుటలో పరిచ్ఛేద ముల యుపయోగ మెక్కువగ గలదు

విషయమునుగూర్చి కొన్ని భావములు మనస్సునందు గల్గినపిదప ఆయంశములను పరిచ్ఛేదములక్రింద నేర్పరచుకొనఁ బడును. ఇట్లు చేయుటవలన వ్రాయునంశముల కొక క్రమ విధానమేర్పడి, స్ఫురించినభావములు ప్రసక్తిగలవో లేనివో స్పష్టమగును. ఒకపద్ధతి ననుసరించిన యాలోచనాశక్తి వృద్ధి

జెందును. ఏవిధమగు విషయమునుగూర్చి వ్రాయునపు డేపరిచ్ఛేదముగ విడదీయవలెనో తెలిసికొన్నయెడల, భావ స్ఫురణకు సౌలభ్యమేర్పడును. పరిచ్ఛేదనిర్మాణముచే వ్యాస మునఁ గార్యకారణభావమును, క్రమవికాసమును నేర్ప డును; కాన విషయమును కొన్ని పరిచ్ఛేదములక్రింద విభజిం చినచో, వ్యాసరచన కొకమార్గము గోచరించును. పరిచ్ఛేద ములు నిర్మించుశక్తి అభ్యాసముచేతను, అనుభవముచేతను, కలుగవలసినదే. ఈవిధమగు విషయమున నీ పరిచ్ఛేదము లుండదగునని స్థూలముగఁ జూపవచ్చును అంతమాత్రముచే నివియేగాని మఱి పరిచ్ఛేదము లుండగూడదని శాసించుటకు వీలుండదు. బుద్ధికుశలత నుపయోగించి యూహించియు దప్ప కుండ నెట్టిపరిచ్ఛేదములైన నేర్పరచుకొనవచ్చును పరిచ్ఛేద నిర్మాణము చేయుచో, వ్యాసము కలగూరగంపగ నుండక క్రమమగు నేర్పాటును కల్గియుండును. సాధారణముగ నొక్కొక్క పరిచ్ఛేది మొక్కొక్క శీర్షికను కల్గియుండవలెను. ఆ శీర్షికక్రింద వ్రాయదగు నంశములనే యా పరిచ్ఛేదమున వివరింపదగును. పరిచ్ఛేదమును, వ్యాసము నారంభించునపు డొడమవైపు పుటల వ్రాయుట మంచిది. ఇట్లు వీలులేనిచో, చిత్తుకాగితముపై వ్రాసికొనదగును. వ్యాసము వ్రాయునపు డెల్ల ఈ పద్ధతి ననుసరించుట మంచిది. భావ సాంకర్యము లేక విషయమును సమగ్రముగఁ జర్చించుటకు పరిచ్ఛేద నిర్మాణము చాలవరకు తోడ్పడును. వక్తవ్యము—అనగా విషయమునకు సంబంధించిన యొకేవికల్పమునుగూర్చి వర్ణన– పరిచ్ఛేదముయొక్క ప్రధానలక్షణము. అంశముల ప్రాధాన్య

మునుబట్టి, పరిచ్ఛేదముల ప్రమాణముండఁదగును. పరిచ్ఛేదము ఒకదానితో నొకటి సంబంధమును గల్గియుండి, క్రమవికాసము గల్గియుండవలెను. సాధారణముగ నొక పరిచ్ఛేదమందలి మొదటివాక్య మాపరిచ్ఛేదమునకు సారాంశమై యుండును. ఇట్టి వాక్యము కీలకవాక్య మనఁబడును. కాన గీలక వాక్యము వ్రాయునపుడు బాగుగా నాలోచింపఁదగును. ప్రధానభావములు పరిచ్ఛేదమందలి మొదటి వాక్యములలో గాని, చివర వాక్యములలోగాని తెల్పదగును. వాక్యక్రమమును, పరిచ్ఛేదక్రమమును భావప్రాముఖ్యమునుబట్టి యుండును.

వివిధజాతులకుఁ జెందిన వ్యాసములను విభజింపఁదగు పరిచ్ఛేదముల శీర్షిక లీక్రింద నీయఁబడినవి. సంగ్రహసూచిక నేర్పాటుచేసికొనుట కివి కొంత మార్గదర్శకములుగ నుండవచ్చును.

1. వర్ణనలు

(a) జంతువులు

1. జాతి, ఉనికి, 2. విధములు, 3. అవయవనిర్మాణము, 4. ఆహారము, అలవాట్లు, 5. ప్రత్యేకలక్షణము, 6. ఉపయోగములు.

(b) వృక్షములు

(జంతువులకువలెనే)

(c) యుద్ధములు ప్రమాదములు

1. కాలము, స్థలము 2. కారణము, 3. పాల్గొన్న వ్యక్తులు, 4. జరిగినక్రమము, 5. ఫలితములు.

(d) యంత్రములు

1. ఎవ రెప్పుడు కనిపెట్టిరి? 2. వివిధభాగములు 3 పని చేయువిధానము. 4. ఉపయోగములు

(e) నదులు

1. జన్మస్థానము, పొడవు, ముఖద్వారము 2. ప్రవహించు ప్రదేశము, 3. పుణ్యక్షేత్రములు, పట్టణములు 4. ప్రాముఖ్యము.

(f) పట్టణములు

1. ఉపోద్ఘాతము, 2. చరిత్ర, 3. విస్తీర్ణము, జనసంఖ్య 4. ప్రాముఖ్యము, కార్యాలయములు, కట్టడములు.

2. జీవితములు

(a) కవులు

1 జననము, తలిదండ్రులు, జన్మస్థానము 2. విద్యాభ్యాసము 3. రచించిన గ్రంథములు 4. కవిత్వలక్షణములు 5 వాజ్మయమందుగల స్థానము.

(b) పరిపాలకులు

1. జననము, తలిదండ్రులు, జన్మస్థానము 2. విద్యాభ్యాసము 3. పాలనావిధానము 4. శీలము 5. ఉపసంహారము.

(c) రాజ్యాంగవేత్తలు

1. జననము, తలిదండ్రులు, జన్మస్థానము 2. విద్యాభ్యాసము 3 రాజకీయజీవితము 4. దేశసేవ 5 ఉపసంహారము

(d) సంఘసంస్కర్తలు

1. జననము, తలిదండ్రులు, జన్మస్థానము 2. విద్యాభ్యాసము 3. సంఘస్థితి 4. సంస్కరణము 5. ఉపసంహారము

(e) దేశభక్తులు

1. జననము, తలిదండ్రులు, జన్మస్థానము 2. విద్యాభ్యాసము 3. దేశసేవ 4 త్యాగము 5. ఉపసంహారము.

(f) వీరులు

1. జననము, తలిదండ్రులు, జన్మస్థానము 2 విద్యాభ్యాసము 3 వీరత్వచర్యలు 4. గుణములు 5. ఉపసంహారము.

3. సమాలోచనలు

(a) గుణములు

1. నిర్వచనము 2. గుణములవలన లాభనష్టములు 3 నేర్చుకొనుటకు సాధనములు 4. నిదర్శనములు, వ్యక్తులు, కథలు.

(b) సుభాషితములు

1. ఉపోద్ఘాతము 2. సుభాషితమునకు వ్యాఖ్యానము 3. సుభాషితమందలి యభిప్రాయముయొక్క సత్యాసత్యములు 4 నిదర్శనములు 5. ఉపసంహారము.

4 ప్రకృతి విషయములు

1. కలుగువిధము 2. ప్రయోజనములు, నష్టములు, 3. ప్రత్యేకలక్షణములు 4. దృష్టాంతములు.

5. పదార్థములు

1 ఎచటదొరకును 2. విధములు 3. ఉపయోగములు.

6 వ్యాధులు

1. నిర్వచనము 2. లక్షణములు 3. వ్యాపించు విధము 4. నివారణమార్గములు.

7. ఆటలు

1. ఉపోద్ఘాతము 2 ఆటవిధము 3. ఆటకుగల నియమములు 4. ప్రయోజనములు.

8. ప్రయాణములు

1. కాలము, స్థలము, సాధనము, ఉద్దేశ్యము 2. మార్గమధ్యమున విశేషములు 3. ప్రయాణసమాప్తి.

9. పండుగలు

1. కారణము 2. ఆచరించు విధానము 3. ప్రాముఖ్యము.

10. దృశ్యములు

1. ఉపోద్ఘాతము 2. నైసర్గికలక్షణములు 3. నదులు, వృక్షములు 4. ఎట్లు మనస్సు నాకర్షించుచున్నవి ఉపసమాప్తి.

11. సంస్థలు

1. ఉద్దేశ్యములు 2. నియమములు 3. లాభనష్టములు 4. ఉపసంహారము.

---

14. వ్యాసరచన

ఉపక్రమణము, వివరణము, ఉపసంహారము.

ఒక విషయమునుగూర్చి స్వబుద్ధితో నాలోచించగాఁ గల్గిన భావములను క్రమవిధానముల ననుసరించి చదువుట కింపు గల్గించునట్లు వాక్యసముదాయములో వ్రాయుట వ్యాసము అనఁబడును.

వ్యాసమునకు ప్రధానభాగములు మూఁడు —1. ఉపక్రమణము 2. వివరణము 3. ఉపసంహారము.

వ్యాసమును కొన్ని పరిచ్ఛేదములుగ విభజింపఁబడును. అందు మొదటి పరిచ్ఛేదమున ఉపక్రమణముండవలెను ఏవిషయమునుగూర్చి వ్రాయుచున్నామో దానిని మొదటి పరిచ్ఛేదమునందు కొన్ని వాక్యములలో సూచించి వ్యాసముయొక్క ఉద్దేశ్యమును స్పష్టపరుపవలెను వ్యాసముయొక్క రెండవ ముఖ్యభాగము వివరణము ఈ భాగమున విషయమునకు సంబంధించిన వివరములు ఉచితమగు కొన్ని పరిచ్ఛేదములలో ప్రదర్శింపవలెను. వ్యాసమునకు తుదిభాగము ఉపసంహారము (లేక పరిసమాప్తి) ను సూచించు పరిచ్ఛేదము.

ఇందు వ్యాసమునందుఁ జెప్పఁబడిన వివిధాంశముల సారాంశమును క్లుప్తముగ నిమిడ్చి చూపవలసియుండును.

పైనఁ జెల్పిన మూఁడు విభాగములును స్పష్టముగ గోచరించుచుండిననే వ్యాసము హృదయాకర్షకముగనుండును.

మాదిరి వ్యాసములు

1 అగ్నిప్రమాదము

పరా.—అగ్నిప్రమాదమును వర్ణించునపుడు ఉత్తమపురుష యుపయోగింపబడుటకు కారణము గ్రహింపదగును. అగ్నిప్రమాద మొకానొక సమయమున జరిగియుండి యొక వ్యక్తిచే వర్ణింపఁబడుటచే నుత్తమపురుష వాడుటయే సమంజసము ఇది సాధారణవిషయముగాదు; నిర్దిష్ట విషయమే. అంగుచే నుత్తమపురుష వాడవలసివచ్చినది.

అగ్ని, మానవునకుఁ జాల యుపయోగకరము; అది ప్రమాదము గల్గించువస్తువు. ముఖ్యముగ గ్రీష్మకాలమున నగ్నివలన ప్రజలకు చాలాభయము గల్గును. వేసవిలో నొకప్పుడు గ్రామములం దగ్నితగిలి యిండ్లు శరపరంపరగ పరశురామప్రీతి యగుచుండుటకలదు.

గడచిన వైశాఖమాసమునఁ బగలు పదునొకండు గంటలవేళ నేలూరుపురమందు తూర్పుగూడమువైపు జనులు పరువులెత్తుచుండిరి. నేనప్పుడే భోజనముచేసి మాయింటి వీధియరుగుపైకివచ్చి చూచితిని. మిక్కిలి జాలిగొల్పు నార్తనాదములు వినబడుచుండెను. ఆప్రజా సమూహముతో నేనును పరుగెత్తితిని. ఆకసముపై బాగ మొగయుచుండినది.

కొంతదూరమగ్గుసరికి, మంటలును కానవచ్చినవి. త్వరగ బరుగెత్తి యెట్టకేలకు మండుచున్న నిండ్లను జూచితిని.

మంటలు పుట్టుటకు మూలకారణ మొకయామది చేసిన పొరబాటని తెలిసినది. ఆమె వంటవండుటకై పొరుగింటినుండి మండుచున్న కట్టను గొనివచ్చుచుండ నామె యజాగ్రతచే నచట క్రిందికి వ్రేలాడుచున్న ముంజూరు తాటకు లంటుకొని యా యింటి కగ్ని వ్యాపించెనట.

అప్పుడచటి దృశ్యము చూచువారల హృదయములు భేదించునట్లుండెను. తగులబడి నష్టమైన యా స్తికొఱకు గొందఱేడ్చుచుండిరి; నిలువ నీడలేమగదాయని కొందఱు వాపోవుచుండిరి; చిన్నపిల్లల వెదకుచు కొందరటునిటు తిరుగు చుండిరి; నిష్పూరవ్వాలు నలుదెసలం బడుచుండినవి.

ఇది యిట్లుండ ధైర్యశాలురును పరోపకార పారీణులు నగుకొందరు మహానీయులా కాలుచున్న నిండ్లపై నెక్కి మంటల నార్పజొచ్చిరి మఱికొందఱు దగ్గరనున్న బావుల నుండి నీరు చేదితెచ్చి, మంటలపైఁ బోసియు ప్రక్కనున్న యిండ్లను తడిపియు, తోడ్పడిరి. ఈవిధముగ నెవరికిదోచిన సహాయము వారుచేసి యగ్నిదేవుని రెండుగంటలసరికి శాంతింపజేసిరి.

ఈ యగ్ని ప్రమాదమువలన సుమారిరువది తాటాకిండ్లును నొక పెంకుటిల్లును పరుశురామప్రీతియయ్యెను. మొత్తము మీద సుమారు నాల్గువేల రూపాయల కిమ్మతుగల వస్తు

వులు నష్టము కల్గినట్లు తెలిసినది. ఆసాయంకాలమున నొక ధర్మాత్ముడు నష్టముబొందిన బీదలకు భోజనము పెట్టించెను.

ప్లాసీ యుద్ధము

కారణము-ఇంగ్లీషువారికిని బంగాళానబాబు సురాజుద్దౌలాకును విరోధము-ఇంగ్లీషు సేనానియగు క్లైవు నవాబు విరోధులతోఁ గలసి నవాబు సైన్యాధిపతియగు మీర్‌జాఫరును లోఁబరచుకొనెను—క్లైవు సురాజుద్దౌలాపై దండెత్తుట—22 జూన్ 1757 తేదీని ప్లాసీ అను గ్రామమువద్ద యుద్ధము—మీర్‌జాఫరు మోసముచే కొలది గంటలలోనే నవాబు సైన్యములు పారిపోయెను—ఇంగ్లీషువారి జయము-ఫలితములు — బంగాళ మింగ్లీషువారి స్వాధీనమయ్యెను. హిందూదేశమున బ్రిటిష్‌రాజ్యము స్థిరపడెను

పై మాదిరి అభ్యాసము

1. మోటారు ప్రమాదము 2. తాళికోట యుద్ధము

2. తిక్కన

ఆంధ్రభారతమును రచించిన కవిత్రయములో ముఖ్యుడగు తిక్కన సోమయాజి క్రీస్తుశకము 13 వ శతాబ్ద పూర్వార్ధమందు జీవించెను. ఇతని తండ్రి కొమ్మనామాత్యుఁడు. తల్లి అన్నమాంబ. తిక్కన బాల్యమున గుంటూరు నందుండి వయస్సు వచ్చిన పిదప నెల్లూరు వెళ్ళియుండెను. ఇతఁడు సంస్కృతభాషను, వేదమును బాగుగా సాధ్యస్థించెను. సదాచార సంపన్నుఁడు.

Library
Acc. No 72,248

తిక్కన రచించిన గ్రంథములలో నిర్వచనోత్తర రామాయణము మొదటిది. ఇది నెల్లూరు విభుడగు మనుమ సిద్ధికి కృతి యీయబడెను. ఈతడు యజ్ఞముచేసి 'సోమ యాజి' యని బిరుదునందెను. పిదప మహాభారతపు సంస్కృత మాతృక నాధారముగగొని, విరాటపర్వము మొదలగు పదునైదు పర్వములు స్వతంత్రముగ దెనిగించెను. అప్పటికి నన్నయభట్టారకు డాది సభాపర్వముల రెంటిని అరణ్య పర్వమున కొంతభాగమును మాత్ర మాంధ్రీకరించియుండెను.

తిక్కన కవిత్వమునం దద్భుత ప్రతిభ గలవాడు. భారతరచనయం దతడు రెండవంతులు తెలుగు పదములను నొకవంతు సంస్కృత పదములు నుపయోగించెను. తెనుగు భాషకుగల మాధుర్యము నతడు. చక్కగ ప్రదర్శించెను నుడికారము వినసొంపైనది. అతని ప్రాతలందు వ్యర్థపదము లేవియు నుండవు. సందర్భమున కనువగు పదములను ప్రయోగించుటలో నతని కతడేసాటి. తిక్కన వర్ణనలు చాల స్వాభావికముగ నుండును. యుద్ధవర్ణనలు మొదలగునవి కండ్లకు గట్టినట్లుండును. అతని భారతమందలి యుత్తర గోగ్రహణము మొగలగు ఘట్టముల నాంధ్రభాష తెలిసినవా రత్యాహ్లాదముతో వినుదురు. ఎట్టి విషయమైనను మంచి నైపుణముతో మనోరంజకముగ జక్కని లోకోక్తులతోగూడి ప్రతించు ప్రజ్ఞ తిక్కనకు విశేషముగ కలదు. అందుచేతనే కృతినికి 'కవి బ్రహ్మ' బిరుదము గలదు.

వ్యాసరచన

ఆంధ్రవాఙ్మయమందు తిక్కనస్థాన మద్వితీయము. ఆతని ప్రయోగములే తరువాతవారికి శరణ్యము లాయెను తిక్కనతో కవిత్వమందు తులతూగ గలవారు చాల నరుదు. 'వినిన భారతము వినవలె; తినిన గారెను తినవలె' నను లోకోక్తి ముఖ్యముగ తిక్కన రచనలవలననే గల్గినది. ఆంధ్ర భాషలోనేగాక తిక్కన కవిత్వము ప్రపంచవాఙ్మయమున గూడ నలంకారప్రాయముగ నున్నది

3. శ్రీనాథుడు

కృష్ణామండలమందలి కలుపట్లణము జన్మస్థానము. భీమాంబ, మారయామాత్యుల పుత్రుడు. పదునాల్గవశతాబ్దపు చివరిభాగమందు జీవించెను. సంస్కృతాంధ్రములు, తర్క-వ్యాకరణశాస్త్రములు, చిన్నతనమునసే యభ్యసించి కవిత్వ మునకు దొరకొనెను ఇతని గ్రంథములు మరుత్తరాట్చరిత్ర, శాలివాహనసప్తశతి, శృంగార నైషధము; భీమేశ్వర పురాణము; కాశీఖండము, హరవిలాసము. ప్రౌఢదేవ రాయల యాస్థానమందు ప్రతిస్పర్థియగు డిండిమభట్టు కంచు ఢక్కను పగులగొట్టించెను అనేక రాజాస్థానములందు పారి తోషికములందెను. 'కవిసార్వభౌము'డను బిరుదుబొందెను ఇతనిశైలి ప్రౌఢమైనను మధురమైనది. కవిత్వమువలన చాల ధనమార్జించి ఖర్చుచేసినకవి. ఇతని కవితాధార అనర్గళమైనది.

1. నదీదృశ్యము

సృష్టిసౌందర్యమునుజూచి యానందింపదలచిన నది ప్రాంతములకుఁ బోవచ్చును. అచటి పరిస్థితు లాహ్లాదకరముగ

నుండును కృతిమాలంకారములవలెగాక, అచట ప్రకృతిశోభ వెల్లివిరియుచుండును.

ప్రశాంతమగు జనపదము ప్రక్క-నుండి ప్రవహించు నేటియొడ్డున సాయంకాల దృశ్యము లతిమనోహారముగ నుండును సాయంకాలమున మెల్లగవీచు శీతవాయువులకు లేచు కెరటములు గట్టుపైబడుచు, కర్ణరసాయనమగు ధ్వనుల నీనుచుండును. నీటిబిందువులతో చల్లనగు నా మందమారు తములు శరీరమును దాకగనే, పగలంతయు మనము పడిన శ్రమదీరి, విశ్రాంతియు నూతనశక్తియును గల్గును. సూర్యు డెర్రనై యస్తమించునపుడు నదీప్రవాహమునకు వింత రంగేర్పడి యచ్చెరువు గొల్పును. తీరమందలి సైకత ప్రదే శములందు బాలు రత్యుత్సాహముతో నాడుకొనుచుండుట కుతూహల మిచ్చును ఒకప్రక్క- తమ గృహోపయో గమునకై నీరు గొంపోవవచ్చు స్త్రీసమూహమును, మఱియొక దిక్కున స్నానముచేసి దేహవస్త్రములను శుభ్రపఱచుకొని సంధ్యాకృత్యముల దీర్చుకొను పురుషులు గల్గి నదీతీర మెంతయు నొప్పుచుండును. నదీప్రాంతమునగల తోటలు ఫల పుష్ప భరితములై మనోహారముగ నుండును.

నదీతీరవాసు లన్నివిధముల భాగ్యశాలులు వారి ఆరోగ్యమును నానందమును ప్రకృతిపోషితమై నగరవాసుల కలభ్యముగ నుండును.

2. పర్వతదృశ్యములు

పర్వతము సృష్టిలొక్క యౌన్నత్యమును, గాంభీర్యమును ప్రదర్శించును. వింత వింత రాళ్ళు, చెట్లు, జంతువులు, గనులు, ఊటలు, సెలయేళ్ళు, గుహలు, లోయలలో యడవులు గల్గి మనోరంజకముగ నుండును.

పై మాదిరి వ్యాసము

3 అరణ్య దృశ్యము

4. పడవ ప్రయాణము

సూచన.—అగ్నిప్రమాద వర్ణనలో వలె నీ వ్యాసమందుగూడ నుత్తమ పురుషయుపయోగింపఁ బడినది ఇవి ప్రత్యేక మొకవ్యక్తి యనుభవమును గూర్చి చేయు వర్ణన లగుటయే యందుకు కారణము.

గడచిన దసరా సెలవులందు నేనును కొంతమంది స్నేహితులును కలసి, పడవప్రయాణము చేయుఁ గుతూహలముతో రాజమహేంద్రవరమునుండి బయలుదేర నిశ్చయించితిమి. సెప్టెంబరు 10 వ తేదీనుండి 25 వ తేదీవరకు మా కళాశాలకు సెలవులిచ్చిరి మేము 11 వ తేదీ మధ్యాహ్నము రెండు గంటలకు బయలుదేరితిమి

బయలుదేరునా డుదయమున నే నిద్దరు స్నేహితులతో నంగడికిబోయి కొన్ని యాహారవస్తువుల గొంటిని ; పిదప సవసరమగు దుస్తులు, పడకలు మొదలగువానిని సిద్ధపరచుకొంటిమి, తరువాత పడవసరంగు నొద్దకుబోయి, పడవలో నొక గది ప్రత్యేకముగ మా కద్దెకిచ్చునట్లేర్పరచుకొంటిమి.

సరిగ రెండుగంట లగుసరికి మేము సామానులతోఁ గోదావరి గట్టున పడవగదిలో గూర్చుంటిమి. మే మెంత తొందరపడినను, పడవయందు సరకులు వేయుచుండుటచే మూడుగంటలవర కోడ కదలనేలేదు. అంతట పడవవాండ్రోడను గడలతో లోతునీటికి త్రోసిరి. గాలి యనుకూలముగ నుండుటచే దెరచాప విప్పబడెను. గోదావరి మధ్యను పడవ యటునిటు నూగులాడుట మాకు భయము గల్పించెను. కొంతసేపటికి నాన గోదావరిని విడిచి వీలూరు కాలువ ముఖమును బ్రవేశించి, విష్ణేశ్వరపు లాకును దాటెను. సూర్యు డస్తమించుసరికి నిడదవోలు చేరుకొంటిమి. మందమారుతము వీచుచుండెను. మేము పడవ పై భాగమునకు బోతిమి. అటునిటు పొలముల దృశ్యము మనోహారముగ నుండి పాటలతోను, పద్యములతోను మమ్మానందింపజేసెను. కొంతసేపైన తరువాత క్రిందకుదిగి, పడవలోని మధ్యభాగము నవలోకించితిమి. సామాన్య జను లందరు కూర్చుండు హాలులో లాంతరుదీప మొకటి మినుకు మినుకు మనుచుండెను అచట నున్నవారందరును పల్లెటూరి జనులే. వారిలో నాగరికు డనిపించుకొన్నవాఁ డొకఁడా వెలుగున గయోపాఖ్యాన నాటకమును చదివి వినిపించుచుండెను. ఒక చోట పడవగుమాస్తాయు నొక ప్రయాణికుడును కేవు విషయమై జగడమాడుచుండిరి. ఇంతలోఁ దొమ్మిదిగంట లగుటచే, మేము ఫలహారముజేసి, మాగదిలో బడుకొంటిమి.

మరునాఁ డుదయమగుసరికి పూళ్ళ చేరితిమి అచట సరంగులకును యజమానికినిఁ గలహము తటస్థించియు, సరకుల

కొరకును, పడవ చాలసేపాగిపోయెను. ఎట్టకేలకు మధ్యాహ్నము రెండుగంటల కేలూరు చేరితిమి.

ఆ పడవప్రయాణ మెక్కువ సంతోషదాయకముగ నుండెను. కాలువ కిరుప్రక్కల చేల సస్యములను కన్నుల పండువగ జూచి యానందించితిమి. కేవులందు స్నానము జేయుచుండిన స్త్రీ పురుషులఁజూడ వేముకగ నుండెను నిరాడంబరమును, నిష్కల్మషమునగు గ్రామజీవనము తిలకించుట యాహ్లాదకరముగ నుండెను. ఆయా ప్రాంతముల బండి పంటలు, రవాణాయగు సరకులు మొదలగువానిని గూర్చి తెలిసికొంటిమి.

పై మూడిరి వ్యాసములు

1. రైలుప్రయాణము 2. విమాన ప్రయాణము.

5 వార్తాపత్రికలు

1. ఉపోద్ఘాతము 2. వార్తాపత్రికలచరిత్ర 3. వార్తాపత్రికలో భేదములు 4. వార్తాపత్రికలలోని విషయములు 5. వార్తాపత్రికల యుపయోగములు 6 ఉపసంహారము

ఈ కాలమున నాగరికత వ్యాపింపజేయు, సాధనములలో వార్తాపత్రికలు ముఖ్యమైనవి. అమెరికా మొదలగు నాగరికదేశములందుఁ గూలివారుసైతము వార్తాపత్రికలఁ బరింతురు

ప్రపంచమందలి మొదటి వార్తాపత్రిక పదునాఱవ శతాబ్దమున వెనిసునగరమందు వెలసినది ఆంగ్లదేశములో

1630 వ యేట, పబ్లిక్ ఇన్ టెలిజన్సర్ అనుపేర ప్రథమ పత్రిక బయలువెడలెను. ఆంగ్లేయులు మనదేశము నాక్రమించిన తరువాత, 'ఇండియాగెజెట్' అనుపత్రిక మనదేశమున మొట్టమొదట స్థాపింపఁబడెను. అప్పటినుండి యీదేశమున నాంగ్లభాషయందును, దేశభాషలందును క్రమక్రమముగ వార్తాపత్రికలు వృద్ధిజెందినవి మన రాజధానియందు దేశీయమగు నాంగ్లపత్రికలలో 'హిందూ' అనునదియును, తెనుఁగుపత్రికలలో 'ఆంధ్రపత్రిక' యును, తమిళపత్రికలలో 'స్వదేశమిత్రన్', 'దినమణి' యు ముఖ్యమైనవి. 'అమృత బజార్ పత్రిక' 'బాంబాయి క్రానికల్' 'లీడర్' మొదలగు నాంగ్ల దినపత్రికలను 'నాయర్' 'విశ్వమిత్ర' 'అజ్' మున్నగు దేశభాషాపత్రికలును ఇతర రాజధానులలో గలవు.

ప్రకటనకాలమునుబట్టియు నంశములనుబట్టియు పత్రికలలో చాల భేదములు గలవు. ప్రతిదినము వెలువడునవి దైనికపత్రికలనియు, వారమున కొకసారివి వారపత్రికలనియు, మాసమున కొకసారి వెలువడునవి మాసపత్రికలనియుఁ జెప్పబడును మూమూమాసముల కొకసారి కొన్ని పత్రికలు ప్రకటింపబడును. మాసపత్రికలందును త్రైమాసిక పత్రికలంచును వార్తలకంటె వ్యాసముల కెక్కువ ప్రాముఖ్య మొసంగబడును.

వివిధప్రాంతములందు జరుగు సమాచారములు తంతి మూలమునను లేఖలమూలమునను గ్రహించి, ప్రతికాధిపతులు ప్రకటించుచుందురు. విదేశవార్తలుగూడ ప్రకటింప

బడును. జ్ఞానదములగు ముఖ్యోపన్యాసములును వ్యాసము లునుగూడ పత్రికలందుండును. ప్రసిద్ధనిషయములకు, ప్రఖ్యాత ప్రముఖులకు సంబంధించు చిత్రములును ప్రచురింపఁబడును. వర్తకుల కుపకరించు వ్యాపారసంగతులు, వైద్యాది ప్రకటన నలు మొదలగువానికిఁగూడఁ బత్రికలందు తావుగలదు.

వార్తాపత్రికల వలనఁ గల్గు లాభము లనేకములు. లోక వ్యవహారము తెలియుచుండుటచే జ్ఞానము విస్తరించి, విశాలభావము లుదయించును. విశాలజ్ఞానము లేనివారు కూపస్థమండూకములబోలి సంకుచిత భావులై యుందురు. జ్ఞానవ్యాప్తికిఁ బత్రికలు చాల తోడ్పడును. పత్రికలం చావశ్యకసంగతు లనేకములు చర్చింపబడుచుండును. ఇట్లు గల్గు జ్ఞానధనమువలన వ్యక్తులును దేశములును వృద్ధిజెందుటకు ప్రోత్సాహము గల్గును. రాకపోకలు వృద్ధిజెంది దేశము లన్నిటికిని సంబంధ మేర్పడుచున్న యీ కాలమున నా యా దేశములమధ్య స్నేహము, సానుభూతిగల్గునట్లు చేయుటకు వార్తాపత్రికలు గొప్పసాధనములు. అజ్ఞానాంధకారమున మునిగియున్న పల్లెలందు జ్ఞానభానుని నుదయింపజేసి ప్రజా బాహుళ్యమునకు ప్రబోధము గల్గించుటలో వార్తాపత్రికలు చాలయెక్కువ పనిచేయును. దేశమందలి ప్రభుత్వమునకును ప్రజలకును పరస్పర మభిప్రాయముల తెలియఁజేయుటకు పత్రికలుచేయు సాయ మమితము. లండన్ టైమ్సువంటి శక్తి వంతములగు పత్రికలు ప్రభుత్వముపై నిట్టిప్రభావము గలిగి యున్నవో గతించిన యైరోపాసంగ్రామము విదితము జేసినది.

పత్రికలవలన నద్భుతమగు సమాచారములు తెలియుటచే మానవుని ప్రయత్న మాతసికి బోధపడి యహంభావము తగ్గును. పత్రికలందుగల ప్రకటనలు వ్యాపారాదులకు ప్రచార మిచ్చి వర్తకులు, వైద్యులు, ప్రభుత్వోద్యోగులు మొదలగు వారికి వారివారి వృత్తులం దభివృద్ధి బొందుట కెంతేని తోడ్పడును వృత్తాంతములు పత్రికలవలన దెలియుచుండుటచే వానిఁబట్టి సంఘమందలి లోపములు గ్రహించి సంస్కరించు కొనుటకు వీలగును.

వార్తాపత్రిక లేవిధముగఁ జూచినను దేశాభివృద్ధికి మిగుల లాభకరము, జనుల భావిసౌభాగ్యము వార్తాపత్రిక లపైఁ జాలవర కాధారపడియుండును

6. విదేశయాత్ర

1. విదేశయాత్ర యన నేమి? 2. యాత్రలలోని భేదములు, లాభములు 3. కొందరు ప్రసిద్ధులగు యాత్రికులు 4. ఉపసంహారము.

జన్మస్థలమునుండి బయలుదేరి దేవదర్శనము, దేశదర్శనము మున్నగువానికై యితరదేశములకుఁ బోవుట యాత్రయనబడుచున్నది. విదేశయాత్ర మానవుని జీవితమున చాలపరిణామము గల్గించును.

దేశాటన మనేకోద్దేశములతోఁ జేయబడుచున్నది. కొందరు పరదేశమందుగల జీవితాచారములను తెలిసికొన గుతూహలపడుదురు. తీర్థయాత్ర సేవించినఁ బుణ్యము

లభించునని మరికొందరు యాత్రల గావింతురు. ఆరోగ్యము కొరకు నన్యదేశములకు బోవుటయు గలదు.

విదేశసంచారము వలన కలుగుమేళ్ళనేకములు విదేశస్థుల వేషభాషలు నాచారములు తెలిసికొనుటచే మనుజుని దృక్పథము విశాలమగును. ప్రకృతివిచిత్రము లనేకములు మనమున కానందము గూర్చును. గ్రంథములవలన గల్గిన జ్ఞాన మనుభవమునకు వచ్చి స్థిరపడును. దేశాంతరములందు తిరుగునపుడు గల్గు కష్టములచే సహనశక్తి యలవడును. ఇతరుల బాధలను సౌఖ్యములను జూచుటవలన ననుభవము వృద్ధియగును. వివిధ దేశములందలి శీతోష్ణస్థితి, పంటలు మొద లగునవి తెలియుటచే భూగోళశాస్త్రజ్ఞాన మెక్కువయగును. మూఢాచారములు నశించి మతసహిష్ణుత గల్గును ఉన్నతా దర్శము లేర్పడుట కవకాశము లభించును. సంసారకష్టములు తటస్థించినపుడు దేశసంచారముచే మనఃఖేదము తగ్గి యుల్లా సము కల్గును.

అనేకులగు ప్రసిద్ధయాత్రికులగూర్చి మనకు చరిత్రలో దెలియుచున్నది. మతాభిలాషచే హర్షవర్ధనుని యాస్థానము నకువచ్చిన 'హ్యూన్‌త్సాంగ్', విక్రమాదిత్యుని కాలమున వచ్చిన 'పాహియాన్' మొదలగు చీనాయాత్రికులగూర్చియు, చంద్రగుప్తుని యాస్థానమునకు వచ్చిన మెగస్తనీసను గ్రీకు రాయబారిని గూర్చియు మనము వినియున్నాము. ఆఫ్రికా మొదలగు దేశముల. బరిశోధించుటకై గొప్ప త్యాగముచేసిన లివింగ్‌స్టన్, మంగోపార్కు మొదలగువారి

చరిత్రలు ప్రసిద్ధమే. పొగడొడలు, విమానములు, భూమి శకటములు మొదలగు ప్రయాణసౌకర్యములు వృద్ధిజెందిన యీకాలమున నింకను ననేకులు దేశసంచారము చేయు చున్నారు. ద్విచక్రశకటమువీదను, కాలినడకను, దూర సంచారము చేయువారుగూడ కలరు.

'దేశాటనం పండితమిత్రతాచ' యని దేశసంచారము పద్యణము లలవమటకు ముఖ్యసాధనమని పెద్దలు చెప్పి యున్నారు వాశ్చాత్యదేశములందు కళాశాలవిద్య పూర్తి యగుటతోడనే, ప్రతివిద్యార్థియు, గొంతకాలము విదేశ యాత్రచేయును, అంతటగాని విద్యకు సంపూర్తి గలిగినట్లు భావింపబడదు విదేశయాత్రకూడ విద్యయం దొక ముఖ్య భాగమే.

7. పట్టణ నివాసము ; గ్రామజీవనము

1. ఉపోద్ఘాతము 2 పట్టణనివాసమువలన లాభములు 3. పట్టణనివాసమువలన నష్టములు 4. గ్రామజీవనమువలన లాభములు 5. గ్రామజీవనమువలన నష్టములు 6. ఉపసంహారము.

అన్నిదేశములందును పూర్వకాలమున గ్రామము లెక్కువగ నుండెడివి. క్రమక్రమముగా గ్రామములు క్షీణించి పట్టణము లెక్కువగుచున్నవి. జీవితవిషయమై జూచిన, పురములందు కీడు మేళ్ళు గలవు. అల్లే గ్రామములందును కష్టసుఖములున్నవి.

ఆధునిక నాగరికతవలన మనుజుఁడు పొందఁదగిన సౌఖ్యము లన్నిటిని పొరు లనుభవించుచున్నారు. తగిన ధనమున్నచో, వారెన్ని భోగములనైనను బొందవచ్చును. మోటారులు, ట్రాములు మొదలగు శీఘ్రగమన సాధనముల నుపయోగింపవచ్చును. గొప్పగొప్ప కళాశాలలు గ్రంథాల యములు మొదలగు విద్యాసంస్థలవలన జ్ఞానార్జనమునకుఁ బట్టణములం దెక్కు-వ యవకాశము గలదు. టాకీలు, గ్రామ ఫోనులు, నాటకములు మొదలగు వినోదములచే నానందింప వచ్చును. సమాచారముల నతిత్వరితముగఁ బంపుటకు తపాలా తంతికార్యాలయములు సిద్ధముగ నుండును. అవసరమైనపుడు వైద్యసహాయము సులభముగ దొఱకును.

ఇన్ని సౌకర్యములున్నను, పట్టణజీవనమందు కొన్ని లోపములు గలవు. నిరంతరముండు సందడిచే పురవాసులకు శాంతిచిత్తముండదు. జనులు క్రిక్కి-రిసియుండుటచేతను, ఇండ్లు విశాలముగ లేకపోవుటచేతనుఁ బరిశుభ్రమగు గాలియుండదు. యంత్రములనుండి వెలువడు పొగచే దుర్వాసన వ్యాపించును. ఆహారపదార్థములు సిలువయైన కలితీ చేయఁబడియుండును. పట్టణవాసులు తఱుచుగ స్వార్థపరులగుదురు; పొరుగువారితో గూడ కలిసిమెలసి యుండరు. శీఘ్రగాములగు వాహనముల వలన పాదచారులకు బ్రమాదములు తటస్థింపవచ్చును. పట్టణ వాసులకు వ్యామోహము లెక్కు-వగనుండి, వ్యసనములలో తగుల్కొ-నుట కనకాశములుండును. మొత్తముమీద నగర జీవనము కృత్రిమము.

ప్రకృతిశోభకుఁ బల్లెటూళ్ళు పుట్టినిండ్లు. పచ్చగఁ బెరిగిన సస్యములును, కమ్మతావులు వెదజల్లు పుష్పములును, మిచ్చలవిడిగ గానము చేయుచుండు పక్షులును, ఇంద్రియములకుఁ బండువు చేయుచుండును. గ్రామజీవితము ప్రశాంతముగను, నమాయికముగను నుండును. గ్రామస్థు లొకరికొకరు సహాయముఁ జేసికొనుచు, కట్టుబాట్లకు లొంగియుందురు. ఆరోగ్యము గ్రామవాసుల సొమ్ము. అతిథిపూజ జానపదుల సహజగుణము.

తగు ప్రయాణసౌకర్యములు లేకుండుట గ్రామజీవనము యొక్క ప్రధాన లోపము. ప్రభుత్వ కార్యస్థానములు లేక పోవుటచే నొక్కొక్కపుడు గ్రామములం దాసక్తికిఁ దగినంత రక్షణ యుండదు. ఆధునిక నాగరికతకు దూరస్థల మగుట చేతను, పరిమితసంఘమందే మెలగుటచేతను, గ్రామీణుల దృక్పథము సంకుచితమగును; విశాలభావములకుఁ దావొసఁగదు. మూఢాచారములు పల్లెటూరి జీవనమం దధికముగ నుండును. 'God made the Country, and man made the Town' అని యాంగ్లభాషయందు సామెత గలదు. గ్రామ మీశ్వర నిర్మితము, పట్టణము నరనిర్మితము అని దాని భావము. లోకములో ప్రతిదానికిని మంచిచెడ్డలు గలవు. మొత్తముమీద జూచిన, గ్రామజీవనము మనుజుల భోగలంపటులుగఁ జేయక ఆధ్యాత్మికచింత గల్గించి, ఆస్తికులనుగఁ జేయఁగలుగును.

8 గ్రామ పునర్నిర్మాణము

1. ఉపోద్ఘాతము 2. గ్రామముల పూర్వస్థితి 3 గ్రామముల ప్రస్తుతస్థితి 4. పునర్నిర్మాణమునకు పద్ధతులు 5. ఉపసంహారము.

సుమారు నూరు సంవత్సరముల క్రిందటి వరకు మన దేశమందలి గ్రామములు సర్వసంపదల కాకరములై, దేశ సౌభాగ్యమునకు మూలకందములై, స్వయంపోషకములై యుండెనని మన దేశచరిత్ర తెల్పుచున్నది. కాని క్రమక్రమముగా నీస్థితి మారినది. గ్రామములు జనహీనములై, క్షీణదశకు బాల్పడుచున్నవి. కాన దేశాభివృద్ధి గోరువారెల్లరును గ్రామపునరుద్ధరణ సమస్యనుగూర్చి శ్రద్ధవహించుట యత్యవసరమగుచున్నది.

పూర్వకాలమున మన దేశమందు ఏ గ్రామమునకుఁ గావలసిన యావశ్యకపదార్థము లచ్చట బండుచుండెను. వడుకుట, బట్టలునేత, వడ్రము మున్నగు గృహ పరిశ్రమలు విరివిగ సాగుచు, అవసరమగువస్తువులకు లోపములేకుండెను. సాధారణముగా ప్రతివారును కులవృత్తుల నవలంబించుచుండిరి. నిరుద్యోగసమస్య లేదు. గ్రామస్థుల కవసరమగు విద్యగఱపువారుండిరి. ప్రజలు గ్రామయజమానుల మాటలకు విధేయులై యుండిరి. ఆహార విహారాదులయందు నియమము గల్గియుండుటచే తఱుచుగ ననారోగ్యమునకుఁ బాల్పడుటలేదు. ఇట్లేవిధముగఁ జూచినను గ్రామములస్థితి బాగుగానుండెను.

ప్రస్తుతకాలమున నాస్థితి మారినది. విదేశ సంబంధాదులచే ఆర్థికపరిస్థితులు తారుమారైనవి. పంటనస్తువుల ధరలు తగ్గినవి. అందుచే గ్రామమునకు వెన్నెముక యనదగు రైతుసంఘము ఋణభారమునఁ గ్రుంగుచున్నది. ఆంగ్లవిద్యాది వ్యామోహముచే గ్రామస్థులు పట్టణములు జేరి, యచ్చట నిడుములపాలగుచున్నారు. యాంత్రిక వస్తువుల పోటీవలన గృహపరిశ్రమలు నశించుచున్నవి. గ్రామములందలి పనివాండ్రు వృత్తిహీనులై, స్వస్థలములవిడిచియల్లాడుచున్నారు. పల్లెజనులు విద్యాగంధములేక, ఆరోగ్యసూత్రములు దెలియక, వ్యాధిగ్రస్తులగుచున్నారు. అంటురోగములు ప్రబలి, తగిన వైద్యసహాయములేక, జనులు మృత్యువు వాతబడుచున్నారు. కట్టుబాట్లు తగ్గిపోవుటచేఁ దటాకము లందలి నీరుచెడి, త్రాగ నీరులేక, గ్రామస్థులు చాల యిక్కట్లననుభవించుచున్నారు. ప్రజలపాలిటి కామధేనువగు గోసంతతి తగిన పోషణలేక క్షీణించుచున్నది.

ఇట్టిస్థితిలో గ్రామ పున్నర్నిర్మాణమునకై కర్తవ్యమెంతేని గలదు. జనసామాన్యమున కుపకరించు విద్య నభివృద్ధిజేయనలెను. పామరులలో జ్ఞానాంకురములను వెదజల్లవలెను. వైద్యశాలలనెలకొల్పి యారోగ్యసూత్రముల ప్రచారమొనర్పుట యవసరము. ఆధునిక కృషిపద్ధతుల బోధించి, వ్యవసాయమువలన రయితుల కెక్కువ లాభమును గల్గింపవలెను. గ్రామస్థులను దురాశాపూరితులగు ఋణదాతలబారినుండి తప్పించుటకు, పరపతిసంఘములు స్థాపించవలెను. నీటి

సముపాయములను, రాకపోకల సౌకర్యములను విపులముగా నొనర్పవలెను. పౌరసత్వపు హక్కులను, బాధ్యతలను గ్రామస్థులందరికి బోధించి దేశపరిపాలనయందు వారికిగల స్థానమును స్పష్టపరుపవలెను. గ్రామ పరిశ్రమల ప్రోత్సహించుట విధాయకము. సంచార గ్రంథాలయముల మూలమునను, సంచార చిత్రప్రదర్శనములచేతను గ్రామస్థులకు జ్ఞానవికాసము గల్గింపవలెను. గ్రామస్థులు మూఢాచారముల మానునట్లు వారికి మనఃపరిపాకముఁ గల్గింపనలెను.

గ్రామ పునర్నిర్మాణ విషయమున విద్యాధికుల బాధ్యత హెచ్చుగనున్నది. తమ తీరికసమయమును వారిందులకు వినియోగించుట ధర్మము. ఈ కార్యము ద్రవ్యసాధ్యము. ధనికులు కొంత త్యాగము చేసినచో వారి ఐశ్వర్యమునకుఁ సద్వినియోగము కల్గును. ప్రభుత్వమువా రీవిషయమై శ్రద్ధ వహించి యేటేటకు కొంత ధనము నీ కార్యమునకై ప్రత్యేకించుట ప్రశంసార్హము అధునిక నాగరికతనుబట్టి గ్రామ జీవనమందు కొంతమార్పు గల్గుట సహజము, కాని దేశాభివృద్ధికి గ్రామమే పునాదియనుట యెప్పటికిని మఱువఁ డగదు.

9. బాలభటోద్యమము

1. ఎట్లు స్థాపింపబడెను 2 ఈ యుద్యమముయొక్క యుద్దేశ్యము 3 బాలభటుల తరిఫీదు 4 బాలభటుల యుపకరణములు 5. బాలభటులు చేయుపని.

బాలభటోద్యమము బేడెన్ పవెల్ అను గొప్ప సేనానిచే స్థాపించబడెను. బోయరు యుద్ధమునందు వార్తలు తీసికొనిపోవుటకును, శత్రువుల జాడలను కనిపెట్టుటకును బాలుర నతడు తరిఫీదుచేసెను బాలురు సంఘమునకు జాల యుపయోగకరమగు కార్యముల చేయగలరని యాతడు గ్రహించి ఆ యుద్ధము తర్వాత బాలభటసంఘము స్థాపించెను.

బాలభటుని ముఖ్యధర్మము మానవసేవ. నరజాతికి సాధ్యమైనంత సేవజేయ ।పయత్నించుటయే యాతని యాశయము. ఈయాశయ సాఫల్యమునకు సంసిద్ధత జూపుటయే బాలభటుని నిరంతరధ్యానము. దేవునికిని, రాజునకును, దేశమునకును సేవజేయుట కాతడు ప్రమాణము జేయును.

సంఘసేవ జేయుటకై బాలభటులకు గొంత యనుభవము కల్గింపబడుచున్నది. తమ యాహారము తాము సిద్ధపఱచుకొనుటకును, తమకపరిచితములగు స్థలమందు త్రోవ దెలిసికొనుటకును, కష్టజీవనమున కలవాటుపడుటకును తగు శక్తిని వారితెరిఫీయదువలన బొందుచున్నారు. రోగుల కుపచారములుచేయుట, ప్రథమచికిత్సచేయుట మొదలగు నుపయోగములగు కార్యములను వారు నేర్చుకొనుచున్నారు.

తమధర్మములను ।క్రమముగ నిర్వర్తించి యితరులపై నాధారపడకుండ సంఘసేవ జేయుటకై బాలభటులు తమకవసరమగు వస్తువులను కొన్నిటి నొక సంచిలో భద్రపరచుకొందురు. 'కాకి' రంగు చెడ్డీయును, కుడితిసీయును ధరించి బలీయమగు నొక దండమును చేతబట్టుకొందురు. ఒక కత్తి,

వంటకుపకరించు స్వల్పమగు సామానులు, ఒక దుస్తులజత త్రాడు మొదలగునవి బాలభటులవద్ద నుండును.

అగ్ని, జలము మొదలగు వానివలన ప్రమాదములు తటస్థించినప్పుడును, తీర్థయాత్రలయందు బాలభటులు సేవ జేయుచుండుట యందరకును తెలిసియేయున్నది. అజ్ఞానము మొదలగు ననేక లోపములచే వెనుకబడియున్న మన దేశ మందు బాలభటులు చేయగల పని యెంతేని గలదు. ఆరంభ రమునకు ప్రాధాన్యమొయిక సేవాతత్వమును బోధపరచు కొన్నచో బాల్యరకీయుద్యమ మత్యంతోపయోగకరమే. ఉద్య మముయొక్క ధర్మమును నెరవేర్చుటకు మనఃపరిపాకమత్యవ సరము. ఇటీవల హిందూస్థాన్ సేవాదళమను పేర బాల భటోద్యమము మఱియొక రూపముదాల్చి మనదేశమున పని చేయుచున్నది. పేరేదియైనను ఉద్యమముయొక్క ప్రాశ స్త్యము పనిపై నాధారపడియుండును.

వ్యాసములకు సూచికలు

1. దేహపరిశ్రమ

(అ) ఉపోద్ఘాతము.

(ఆ) యంత్రములయందలి భాగములు పనిచేయకపోయిన త్రుప్పు పట్టునట్లు శరీరమందలి యవయవములకు పరిశ్రమ లేనిచో ననారోగ్యము కలుగును.

(ఇ) పరిశ్రమలవలన లాభములు.—రక్తప్రవాహము, కండ రములువృద్ధి; మలినపదార్థములు బయటకుబోవుట.

(ఈ) ఎక్కువ పరిశ్రమ కూడదు.

(ఉ) ఉపసంహారము.

2. చరిత్రలవలన లాభములు

(అ) చరిత్రయన నేమి ? వివిధదేశములందు జరిగిన విషయముల సహేతుకముగ చెల్పుట.

(ఆ) లాభములు-పూర్వుల యనుభవము ; ప్రబోధము, దేశభక్తి ; జ్ఞానవికాసము.

(ఇ) ఉదాహరణలు.

(ఈ) ఉపసంహారము.

3. ఒక వీరుని చరిత్ర

(అ) శివాజీ బాల్యము, విద్యాభ్యాసము-తల్లియొక్కయు గురువుయొక్కయు నుపదేశములు.

(ఆ) రాజ్యస్థాపన-పట్టాభిషేకము.

(ఇ) ఔరంగజేబుతో వైరము.

(ఈ) శివాజీ శీలము.

(ఉ) ఉపసంహారము-ప్రపంచ వీరులలో నొకడు.

3 ఐకమత్యము బలకరము

(అ) ఐకమత్యమన నేమి ?

(ఆ) సంఘీభావమువలన లాభములు.

(ఇ) ఉదాహరణలు.

(ఈ) ఉపసంహారము.

5. విద్యార్థి వసతిగృహములు

(అ) ఉపోద్ఘాతము.

(ఆ) వసతిగృహములు నిర్వహించు విధము.

(ఇ) వసతీగృహములందు నివసించుటవలన లాభములు; నియమబద్ధమగు జీవితము; ఉపాధ్యాయుల శిక్ష; పరిశుభ్రత; కాలనియమము; విద్యార్థుల సదుపాయములు.

6 అతిబాల్య వివాహములు

(అ) ప్రాచీనకాలపు స్థితి

(ఆ) అతిబాల్య వివాహములకు కారణములు.—అజ్ఞానము; విదేశీయ దండయాత్రలు; కన్యాదాన పద్ధతి.

(ఇ) వీనివలన నష్టము:—జాతి దుర్బలమగును, వితంతువులు; శిశుమరణములు; స్త్రీవిద్యకాటంకము.

(ఈ) ఉపసంహారము — శారదాశాసనము.

7. గ్రంథాలయములు

(అ) ఉపోద్ఘాతము

(ఆ) గ్రంథాలయము లెట్లు నిర్వహింపబడును; సంచార గ్రంథాలయములు.

(ఇ) ఉపయోగములు – జ్ఞానవ్యాప్తి

(ఈ) ఉపసంహారము

8 విద్యార్థుల విధులు

(అ) విద్యార్థి యన నెవడు?

(ఆ) విధులు:—విధేయత, కట్టుబాట్లకు లోబడియుండుట; జ్ఞానార్జనము; సంఘసేవ, సద్వర్తనము; జీవితమునకు సంసిద్ధత.

(ఇ) ఉపసంహారము.

9. ప్రయాణసాధనములు, ప్రాచీనములు, నవీనములు.

(అ) ఉపోద్ఘాతము.

(ఆ) ప్రాచీన సాధనములు :—బండ్లు, గుఱ్ఱము, సవారీలు.

(ఇ) నవీనములు :—భూమిమీద, నీటిమీద, గాలిమీదను గల సాధనములు.

(ఈ) ఉపసంహారము—ప్రస్తుతకాలమున గల త్వర — నష్టములు.

10. నౌకాశ్రయములు

(అ) నౌకాశ్రయ మనగేమి ?

(ఆ) భేదములు-సహజములు, కృత్రిమములు – ఉదాహరణలు.

(ఇ) ప్రపంచమందలి గొప్ప నౌకాశ్రయములు:—న్యూయార్కు–, లండన్, లివర్పూలు, బొంబాయి, విశాఖపట్టణము

(ఈ) లాభములు.

(ఉ) ఉపసంహారము.

వ్యాసములు వ్రాయదగు విషయములు

1. సదభ్యాసముల నలవరచుకొనుట.
2. ఇనుము – దాని యుపయోగములు
3. పాఠశాలా పత్రికలు
4. భూతదయ.
5. మన దేశమందలి గ్రామస్థుల జీవితము
6. మీ పాఠశాలలో జరుగు వివిధ కృత్యములు.

7. ఆరోగ్యవారపు టుత్సవములు.
8. మీ పాఠశాలా సారస్వత సంఘమున నీవు పాల్గొనిన విధము.
9 వివిధపాఠశాలలకు జరుగు పోటీపందెములు.
10. మీ గ్రామమున జరుపఁబడు నొక పరిశ్రమ.

---

15. లేఖా రచన

క్రమమగురీతిని లేఖలను వ్రాయుటకు మంచిఅభ్యాస మవసరము. ప్రస్తుతకాలమునం దుత్తర ప్రత్యుత్తరములు జరుపవలసిన యవసర మందరకును సాధారణముగ నుండును. జాబులయొక్క స్వరూపమునుఁ వానియందలి యంశములను ఆయాసందర్భములనుబట్టి మారుచుండును. ఎవరికి లేఖ వ్రాయునపు డెట్టిమర్యాదపాటింపవలెనో గుర్తెరిగియుండుట అనేకవిధముల శ్రేయస్కరము.

లేఖలను వ్రాయుపద్ధతిని చర్చించుసందర్భమున ఏ లేఖనుగాని రెండు ప్రధానమగు శీర్షికలక్రింద విభజింపవచ్చును; (1) స్వరూపము (2) అంశములు. వ్రాయువాని యభి ప్రాయముల నొకరికి తెలియజేయుటయే లేఖయొక్క ప్రయోజనము. ఈయభిప్రాయములే లేఖకు అంశములుగ నేర్పడును. అంశముల నొక క్రమవిధానమునను, మర్యాదను అనుసరించి తెలియజేయుట లేఖకు సొగసును, కార్యసాఫల్య మునుగూడ నొనగూర్చును. లేఖకు క్రమవిధానమును,

మర్యాదయు లేఖయొక్క స్వరూపమునుగూర్చి శ్రద్ధవహించుటచే నేర్పడును. లేఖయొక్క స్వరూపము విషయమై అశ్రద్ధగా నుండుటచే ననేకనష్టములుకల్గుట కవకాశము గలదు. వ్యాపారవిషయమున చూపవలసినమర్యాద యొక విధము; క్రిందియుద్యోగస్థులు పైయధికారులకు వ్రాయు సందర్భమున నవలంబింపవలసిన గౌరవ్రమొకరీతి; స్నేహితునకు వ్రాయునపుడు చూపదగిన యాదర మొకతెఱగు. ఇట్లు లేఖలమర్యాద లాయా సందర్భములనుబట్టి మారుచుండును.

లేఖలను వ్రాయుట యొకకళయని చెప్పదగును హృదయాకర్షకముగ లేఖలను వ్రాయగల్గుట గొప్ప యదృష్టము. కార్యసాధనమునకు ఉచితరీతిని లేఖలను వ్రాయుట యెక్కువ సహకారిగనుండును. విజ్ఞాన ప్రచారమునకును, హితబోధకును లేఖలు గొప్ప సాధనముగ ప్రస్తుతకాలమున వినియోగింపబడు చున్నవి. ఆంగ్లభాషయందు ఉత్తమ రచయితలు ఆదర్శముగు లేఖలను వ్రాసియున్నారు. (చూడుము Chesterfield's letters to his son). మనదేశమున విఖ్యాత దేశనాయకులగు జవహర్లాలునెహ్రూ పండితులు 'Glimpses of World - History' అను ప్రపంచ చరిత్రను, భూగర్భ శాస్త్రము మొదలగు కొన్ని ప్రకృతి శాస్త్రములకు సంబంధించిన విషయములను తమ కుమార్తె యగు ఇందిరాదేవికి వ్రాసిన లేఖలమూలమున రచించి యున్నారు.

ఆధునిక కాలమున లేఖారచనకు గొప్పసాధనము గల దనుట యనుభవమునుబట్టి సులభముగ గ్రహింపవచ్చును.

లేఖారచనయందు రెండు దృక్పథములను గమనింప వలసి యుండునని చెప్పియున్నాము; (1) అంశములు (2) స్వరూపము.

(1) అంశములు.—మన మితరులకు లేఖ వ్రాయుట సాధారణముగ నేదో యొక ఫలము నుద్దేశించియే జరుగును. నిష్ఫలముగ లేఖవ్రాయుట యెన్నడును తటస్థించదు. వ్యావహార విషయమునగాని, ఉద్యోగధర్మమునుబట్టి గాని స్నేహభావమునగాని, బంధువిషయమునగాని, ప్రజాహితమును గోరిగాని లేఖలువ్రాయుట తటస్థించుచుండును. కనుక లేఖయందలి యంశములు సందర్భమునకు తగినట్లు సాధ్యమైనంత స్పష్టముగను, సరళముగను, సందేహమునకు తావు లేకుండను వ్రాయదగును. లేఖయం దుదహరించు వివిధవిషయములను వేరువేరు పరిచ్ఛేదములుగ విభజించి వ్రాయుట మంచిది జాబులను వీలైనంతగ విడియడిరములతో వ్రాయుట యవసరము. 'నీయుత్తరము చదువుటకు నీవే వెళ్ళనలసియుండును' అను హేళనకు పాత్రులుగాకుండునట్లు జాబులు వ్రాయదగును.

(2) స్వరూపము.—ప్రతిలేఖకును క్రమమగు ఆరంభమును, ఉపసంహారమును ఉండుట యవసరము. ఏ యుత్తరము నందైనను కాగితము పైభాగమున కుడిచేతివైపున వీయూరునుండి ఉత్తరము వ్రాయుచున్నారో ఆ యూరి

పేరును దానిక్రింద ఉత్తరము వ్రాసిన తేదీయును ఉదహరింపవలెను. లేనిచో ఆయుత్తర మందుకొనువారికి అనేక సందేహములు కల్గును. ఊరిపేరు, తేదీ ఉదహరించిన పిదప ఎవరినుద్దేశించి జాబు వ్రాయుచున్నామో వారిని క్రమమగు రీతిని సంబోధింపవలెను. సంబోధనపిదప నుచితరీతిని నమస్కారములను తెల్పవలెను. ఉ॥ శ్రీ... ...నాన్నగారికి నమస్కారములు. వ్రాయబూనిన అంశములను వివరించిన పిదప లేఖకు క్రమమగు ఉపసంహార ముండవలెను. 'చిత్తగించవలెను' అను మర్యాదసూచనను ఎప్పుడును వదలకూడదు. చివర మీ 'ప్రియసుతుడు,' అనియో 'నీయనుంగుమిత్రుడు' అనియో తెల్పి సంతకము చేయవలెను. 'చిత్తగించవలెను' మీ 'ప్రియసుతుడు' సంతకము (చేవ్రాలు)—ఇవి కుడిచేతివైపున ఒకదానిక్రింద నొకటి యుండవలెను. లేఖ నెవరు వ్రాయుచున్నారో వారి పూర్తివిలాసము ఉత్తరము పైభాగమునగాని క్రిందభాగమునగాని యుండుట యవసరము.

లేఖలను సాధారణముగ కొన్ని తరగతులుగ విభజింపవచ్చును :—

1 బంధువులకు వ్రాయు లేఖలు 2. స్నేహితులకు వ్రాయు లేఖలు 3. విద్యార్థులు ఉపాధ్యాయులకు వ్రాయు లేఖలు 4. ఉద్యోగస్థులు పైయధికారులకు వ్రాయు లేఖలు 5. వ్యాపార సందర్భమున వ్రాయులేఖలు 6. ఆహ్వానలేఖలు 7. పత్రికలకు లేఖలు 8. దేశాటనము చేయునపుడు బంధుమిత్రులకు వ్రాయులేఖలు.

మాదిరిలేఖలు

(పరీక్షల యనంతరము మీమాష్టరుగారు పోయినపిదప మీయుపాధ్యాయునకొక లేఖను వ్రాయుము.)

క్షేమం బిక్కవోలు,
2—4—51.

శ్రీ మేష్టరుగారి సముఖమునకు మీప్రియశిష్యుడు మాచిరాజు వెంకటరామయ్య అనేక నమస్కారములు—

మీయొద్ద శెలవుపుచ్చుకొని నేనునిన్న సాయంకాలమునకు మాయూరు చేరుకొంటిని. ఇచ్చట మాయింటియొద్ద అందరును క్షేమముగానున్నారు. మానాన్నగారికి కొంచము నయముగానున్నది తీవ్రమగు జ్వరము వచ్చుటచేతను, నేను దగ్గర లేకపోవుటచేతను, అంకోళినవలన నావిధముగా ఉత్తరము వ్రాసినారు. , దైవకృపచే నిప్పుడాంకోళన కవసరమేమియు లేదు.

నేను వచ్చునపుడు మనసుస్థిమితముగ లేకపోవుటచేత హెడ్మాష్టరుగారి దర్శనము చేయలేకపోతిని. నేను కలమించ గోరితినని వారితో మనవిచేయుగోరెదను.

అన్ని పేపర్లను బాగుగనే వ్రాసినాను. మాక్లాసున కేర్పడియున్న మొదటి బహుమానము నేనే పొందగలనను ధైర్యము కలుగుచున్నది.

నేనిచ్చటకువచ్చి మా స్వగృహమునందున్నను మిమ్ము లను వదలి వచ్చినందులకు నాకెంతయు వేదనగ నున్నది.

మాతండ్రిగారికంటె ఎక్కువ యాదరముతో నన్ను చూచి నాకు విద్యాబుద్ధులు గఱపుచున్న తమ ఋణమును నేనెన్నటికిని తీర్చుకొన జాలనని నేను తలచుచున్నాను. నేను వచ్చునప్పుడు చిరంజీవి మీ చిన్నబ్బాయి కొంచము బద్ధకముగా నుండెను. ఇప్పుడు కులసాగానున్న సంగతి వ్రాయించ గోరెదను. తమ సలహా ననుసరించి గోల్డుస్మిత్తు గ్రంథములను తీసికొని వచ్చితిని. ఈ శెలవులలో పూర్తిగాచదివెదను. వెంటనే జవాబు వ్రాయించగోరెదను.

చిత్తగించవలెను,

ఇట్లు మీ ప్రియశిష్యుడు,
మా. వెంట్రామయ్య

శ్రీ మాచిరాజు సుబ్బారావు పంతులుగారు,
C/o శ్రీ అవసరాల వెంకట్రామయ్య పంతులుగారు,
ఎం ఏ, ఎల్. టి,
టీచరు, పి. ఆర్. కాలేజీ,
కాకినాడ.

లేఖారచనాభ్యాసములు

1. మీ పాఠశాలయందు జరుగు వివిధ కృత్యములను వర్ణించుచు మీసోదరున కొక లేఖ వ్రాయుము.

2. నీవుచేసిన యొక ప్రయాణమును వర్ణించుచు నీ స్నేహితునకొక జాబు వ్రాయుము.

3. పాఠశాలలో చదువుచున్న మీ చెల్లెలిని గ్రంథ పఠనమునకు ప్రోత్సహించుచు నొక లేఖవ్రాయుము.

4. నీవు పాఠశాలలో క్రమశిక్షకు భిన్నముగ ప్రవర్తించి నందులకు పశ్చాత్తాపమును తెల్పుచు మీ యుపాధ్యాయుల కొక లేఖ వ్రాయుము.

5. మీ జట్టుతో ఫుట్‌బాలు (Foot Ball) పోటీపందె మున కాహ్వానించుచు మరియొక జట్టునకు నాయకుడుగనున్న నీస్నేహితున కొకజాబు వ్రాయుము

6. మీ యింటియందు జరిగిన దొంగతనమును గూర్చి దర్యాప్తు చేయగోరుచు మీయూరి పోలీసు యిన్‌స్పెక్టరుగారి కొక లేఖ వ్రాయుము

7. నీ కనారోగ్యముగ నుండుటచే మీ యింటికివచ్చి చూచి వెళ్ళగోరుచు నొక డాక్టరుగారికి లేఖ వ్రాయుము.

8. ఒకానొక గ్రంథమును నీకొక స్నేహితుని ద్వారా పంపగోరుచు పొరుగూరిలోనున్న నీమిత్రునకు లేఖవ్రాయుము.

9. విద్యార్థి వేతనము (Scholarship) నకు దర ఖాస్తుచేయుచు మీ ప్రధానోధ్యాయుల కొక లేఖ వ్రాయుము.

10. ఒకానొక జాతీయనాయకుడు మీ గ్రామమునకు విచ్చేసినపుడు జరిగిన సన్మానమును వర్ణించుచు పొరుగూరు నందున్న మీ తండ్రిగారి కొక లేఖవ్రాయుము.

16. అనుబంధ వ్యాసములు

కొన్ని పద్యములలో కథలిమిడియుండును. అట్టిపద్యము లను చదివి యందలి కథను గ్రహించి గద్యములో వ్రాయుట వలన వచనరచన యలవడును.

పద్యకథలు వ్రాయునభ్యాసము చేయునపుడు ఈయఁ బడిన పద్యమును మూడు నాల్గుసార్లు చదువుకొని యందలి సారమును గ్రహింపవలెను. పిదప ఆ కథను కొన్ని పరిచ్ఛేదము లుగ నేర్పరచుకొని కథను వచనములో రచింపవలెను. సాధా రణముగ పద్యశైలికిని, గద్యశైలికిని కొంత భేదముండును. పద్యకథ వ్రాయునపుడు సరళమును స్పష్టమునగు గద్యశైలిని వాడవలెను. పద్యకథ వ్రాయునపుడు వీలైనంతవరకు సొంత మాట లుపయోగించి మనము స్వబుద్ధితో రచించు రీతిని కథను ఇంపుగా వ్రాయవలెను.

దిగువ నీయబడిన పద్యములు కథారచన కుపక రించును.

శివాజీశీలము

గీ. 'జయము జయము మహారాజ ; జయము జయము !
దేవరకు పట్టమహిషియు, దేవిమాకు
కాఁ దగిన విశ్వమోహనాకార, నీమె
బందెగొని తెచ్చినారము ప్రభునికడకు'

అనుచు సేనాని వచియించి యధికభక్తి
గదుర చేతులు జోడించి యొదిగి నిలిచె ;

ప్రభువు తలయెత్తి యాయింతివైపుజూచె,
జనుల కలకలారావముల్ సందడించె,

'చారుసుకుమార సుందరాకారయైన
యీమెకడుపున నేనుదయించియున్న
అహహా! నే నెంతధన్యుఁడ నగుదునొకద'
యనుచు గద్గదరవమున ననియె ప్రేమ.

అధిపుఁ డాడిన యామాట లాలకించి
తెల్లపోయిరి సభలోని యెల్ల వారు
మేడచుట్టును నిలుచున్న మెలఁతలెల్ల
మేలు మేలని తలలూచి మెచ్చికొనిరి.

'వీలువ నగలును సన్నదువ్వలువ లొసఁగి
వెంటనే యామె దోడ్కొని యింటికేగి,
బల్మిమై నామెబంధెగాఁ బట్టిగొనిన
నేరమునకు క్షమాపణ కోరఁగమ్మ'

అనుచు సేనాని కీర్తి నానకిచ్చి
డిగ్గుకని పీఠమునసుండి డిగ్గె ప్రేమ ;
సభ్యులెల్లరు లేచిరి సంభ్రమమున
సిగ్గుచే నంత సేనాని శిరమువాల్చె.

మూ ఖి క ము

సీ. మునివరుఁ డొకరుండు ముఖ్యతీర్థములెల్ల
నాఁడి గంగానదికరిగి యందు
నవగాహనముచేసి, యాదిత్యుఁ డుదయించు
తఱి నర్ఘ్యజలము హస్తములఁ బట్ట
నయ్యవసరమున నాకాశవీథిగా
నొకడేగ యెలుకబట్టుకొని చనఁగ,
నాయెల్క విడివడి యమ్మానివరుచేతి
యర్ఘ్యజలంబులయందుఁ బడిన

తే. నతఁడు గనుగొని కౌతుకాయత్తుఁ డగుచు
కరుణతోడుత నమ్మూషికమ్ము బట్ట
'కన్యయగుగాక' యనుటయు కాంతయయ్యె
దాని తనభార్యచేతి కమ్మాని యొసగ.

క. ఆరామయు దనకన్న కు
మారికకంటెను గరంబు మక్కువ మెరయన్
గారామున బెనుపగ న
న్నారీరత్నంబు యౌవనప్రియమునన్.

క. ముని పుణ్యాశ్రమ భూములు
వనితం గొని తిరిగి తిరిగి వరియింపుఁ డటం
చును విప్రవరుల నడిగిన
గనుగొని వా రధికభీతికలితాత్మకులై.

అనుబంధ వ్యాసములు

తే. ఇంత చక్క-ని తరుణి మహీసురులకు
గలుగ నేర్చునె రాజుల్కైనగాక
చెలువ నేమెల్ల మనసు విచ్చేయు మునిన
నతఁడు కమలజ్ఞ నింటికి నరుగుదెంచి.

క. ఇది దాకన్యాత్వంబున
ముదిసిన కడు ధర్మహాని, మున్నిటిరూపం
బొదవంగ మూషికంబై
వదలక చరియించుగాక వసుమతి నెందున్.

క. అని పలుక నప్పు మూషిక
తనువున తన ప్రేమాలనున్న దానిని మోదం
బున నొక్క- పురుషమూషిక
మున కంటగగట్టి రెంటి మునివరుఁ డనిపెన్.

హంస కాకీమోపాఖ్యానము

వ. ఒక పెట్టిసుతులు కాకమున కెంగిలులుబెట్టి పెంచు చుండిరి. అది దర్పించి యొకనాఁడు హంసమును డీకొనెను.

క. రాయంచ మందగతిఁ జను
వాయస మతితీవ్రభంగి వలను మెఱసి లీ
లాయితము లొప్ప బహుగమ
నాయాసము నొంది పఱచు నగ్గలికమెయిన్.

ఆ. ఎలమి గడచిపోవుఁ బిలుచుఁ గ్రిమ్మఁతివచ్చి
ముక్కు-ముక్కు-మీఁద మోపుఁ జుట్టు
నేచితిరుగు నీఁక లీఁకలతో రాయు
నొరయుఁ జిత్రిగతుల ముసియు నవ్వు.

వ. తుదకు కాకంబు డస్సి వికలాంగంబులై యిట్లని విత
ర్కించు.

క. నేరక తొడరితిఁ గాల్కొన
భూరుహములు లతలు గిరులుఁ బొదలేమియు లే
వారయ బహుసత్త్వమయము
వారిధి డిగి సోఁకినపుడ వలయుం బొలియున్.

వ. ఆలోచించి పలుకనగుగాక ; పలికినట్లు యెవ్వరికిం
జేయనగునను రాయంచకుఁ గాకం బిట్లనియె.

క. ఎంగిటులు గుడిచి కొవ్వునఁ
బొంగినమెయితోడ గర్వమునఁ దిరుగుచు నా
కుంగలదె యెందునెదురు వి
హంగమపతినైన గెలుతునని మునుపలఁతున్.

క. నాకొలఁది యిప్పు డెజేఁగితి
నీకరుణాలోకనంబు నిగిడించి శర
ణ్యా ! కావుమన్ను మగుడం
గాకులలోఁ గలుషఁ డగవుగాదే నీకున్.

వ. అంత నారాయంచ.

క. వెరవునఁ దత్తనువుం దన
చరణంబుల నిటికి యెత్తి చావుడిపి బల
స్ఫురణంబు మెఱయ వీఁపున
ధరియించుచు వచ్చెఁ బక్షితతులు నుతింపన్.

వ. ఇవ్విధంబునఁ దెచ్చి యెప్పటినెలవున కాకంబునఁ డించెను.

పత్రికలకు సమాచారములు పంపుట.

ఒకచోట జరిగిన సంఘటనలో ప్రధానాంశములు స్పష్టముగ వ్రాసి పత్రికలకు పంపు అభ్యాసము చేసికొనుట మంచి అభ్యాసము ఒక అగ్ని ప్రమాదమునుగూర్చి అట్టి సమాచారపు మాదిరి యొకటి దిగువ చూపబడుచున్నది.

అగ్ని ప్రమాదము

ఈయూరిలో (రాజమహేంద్రవరము) ఈ నెల 12 వ తేదీ మధ్యాహ్నము ఒంటిగంటవేళ జాంపేట మూడవవీధిలో నొక తాటాకులగుడిసె యంటుకొని వెంటనే నలుదిక్కుల మంటలు వ్యాపించినవి. గాలి తీవ్రముగ వీచుచుండుటచే అగ్నిజ్వాలలు చాలయెత్తునకు లేచినవి. ఇంతలో మునిసిపల్

ఫైర్ బ్రిగేడ్ వారికి సమాచారము తెలియఁగా వారు వచ్చి శ్రద్ధతో బనిచేసి యొక యరగంటలో మంటల నార్పిరి. మొత్తము తాటాకిండ్లును పెంకుటిండ్లును కలసి డెబ్బది గృహములు పరుశురామప్రీతియైనవి. సుమా రిరువదివేల రూప్యములు నష్టము గలిగియుండవచ్చును. నిలువ నీడలేక అల్లాడుచున్న పేదవారి సహాయార్థ మొక నిధిని ప్రోగు చేయుటకు యత్నములు జరుగుచున్నవి.

సమాచారములు పంపదగు అంశములు

1. ఒక మోటారు ప్రమాదము.
2. మంత్రిగారు విచ్చేసినపుడు పౌరుల స్వాగతము
3 పశువుల ప్రదర్శనము.
4. తాలూకా రైతుల సభ
5 అధికాహారోత్పత్తి ప్రచారము.


72.248